బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదాత్మక కథలు, సీరియల్సు, విజ్ఞానానికి సంబంధించిన వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగులతో ముద్దు పిల్లలను, పెద్దలనురంజింప చేసే 'బాలరంజని' తప్పక చదవండి.

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

# ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

అమృతాంజనము
ఒళ్ళు నొప్పులను చప్పున తగ్గించి చల్లని మందు

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు శనివారం 27-2-88 సంపుటం : 74 సంచిక : 327 పుటలు : 8 వెల : 90 పైసలు

# ప్రభుత్వవ్యయం పెరిగిపోతోంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :
దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించటానికి సామాజిక, ఆర్థిక ప్రాధాన్యంలేని పథకాలు, కార్యక్రమాలను క్రమబద్ధం చేయటం, వేతనాలలో పెరుగుదలను హేతుబద్ధం చేయటం, పెరుగుతున్న సబ్సిడీలను తగ్గించటం అత్యావశ్యకమని 1987-88 ఆర్థిక సర్వే పిలుపిచ్చింది.

పార్లమెంటులో శుక్రవారంనాడు సమర్పించిన యీ సర్వేలో ప్రభుత్వం వ్యయం తీవ్రంగా పెరగటంపట్ల ఆందోళన వ్యక్తంచేశారు. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి, పెట్టుబడుల లక్ష్యాలను సాధించటంలో సామర్థ్యం కొరవడుతుందని సర్వే నివేదిక హెచ్చరించింది.

ప్రస్తుత వ్యయాన్ని తగ్గిస్తేనే యీ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని దానిలో పేర్కొన్నారుఆదాయ మార్గాలను విస్తృతం చేయటంప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక నిర్వహణా విధానాన్ని మరింత మెరుగుపరచటం కూడా అత్యావశ్యకమని తెలిపారు.

దేశంలో అనేక ప్రాంతాలలో తీవ్రమైన కరువు, అనావృష్టి నెలకొన్నప్పటికీ, నికర జాతీయోత్పత్తి 1 నుండి 2 శాతం పెరుగుతుందని అందనా వేశారు.

1987లో సంభవించిన యీ అనావృష్టివల్ల అభివృద్ధి కృషి కొంత దెబ్బతిన్నదని. దీనివల్ల ఆర్థిక నిర్వహణలో సరికొత్త సమస్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. వాటిలో దేశ ఆర్థికవ్యవస్థలోని అంతర్గత శక్తి వెల్లడికావటంతో పాటు కొన్ని బలహీనతలు కూడా బయటపడ్డాయని అభిప్రాయ పడ్డారు.

ఈ అనావృష్టి, కరువును దృష్టిలో వుంచుకొని యీ ఏడాది ఆర్థిక కార్యక్రమాన్ని రూపొందించి,ప్రకృతివైపరీత్యాలను ఎదుర్కోవటానికి విస్తృతంగా అమలు చేశారని నివేదిక ప్రశంసించింది.

పరోక్షంగా ప్రతికూల వాతావరణం ఏర్పడినా మన వ్యవసాయరంగ సామర్థ్యం బయట పడటం ఆర్థిక వ్యవస్థ పరిపక్వతను చిహ్నమని పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదలవల్ల వ్యవసాయేతర పారిశ్రామిక రంగాలలో చిన్నపాటి అటంకాలు ఎదురైనా ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల కృషి కుంటుపడలేదని పేర్కొన్నారు. అదే సమయంలో విదేశీ వాణిజ్యంలో మంచి ఫలితాలు సాధించటం కూడా మన ఆర్థిక వ్యవస్థ పరిపక్వతకు తోడ్పడిందని, ఆర్థిక నిర్వహణ విధానాన్ని సక్రమంగా అమలు చేయటం వల్ల ఆర్థిక వాతావరణంలో మంచి మార్పులు వచ్చాయని యీ సర్వేలో పేర్కొన్నారు.

పారిశ్రామిక రంగం 10.2 శాతం పెరుగుదలనుసాధించటంవల్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వ్యవసాయ ఉత్పత్తులు మాత్రం7నుండి 10శాతం తగ్గుతాయని భావిస్తున్నారు.

పెట్రోలియం ఉత్పత్తుల వినియోగంలో పెరుగుదలను అరికట్టాలని, దిగుమతులలో పొదుపు పాటించాలని యీ నివేదిక కోరింది.

విద్యుత్ కొరత వల్ల అనేక రాష్ట్రాలలో పారిశ్రామికోత్పత్తులు కుంటుపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనావృష్టి కారణంగా జల విద్యుదుత్పత్తిలో కొరత ఏర్పడటం, మిగిలిన విద్యుత్పత్తి ప్రాధాన్యం కల వ్యవసాయ రంగానికి మళ్ళించటం వల్ల యీ యిబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు. దీనిని ఎదుర్కోవటానికి దేశంలోని విద్యుదుత్పత్తి కర్మాగారాల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు.

## రాయితీలు తగ్గించాలి

ఆదాయ మార్గాలను పెంపొందించుకోవటానికి యీ నివేదికలో కొన్ని సూచనలు చేశారు. 'పన్నుల విధానంలో అనవసరమైన మినహాయింపులను, తగ్గింపులను తీసివేసి, పన్నుల వసూలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలి' అని పేర్కొన్నారు.

వివిధ వాతావరణ పరిస్థితులకు తట్టుకుని వ్యవసాయ రంగం మంచి ఫలితాలు యిచ్చేటట్లు దీర్ఘకాలిక విధానాలను రూపొందించాలని పేర్కొన్నారు. ఆయకట్టు ప్రాంతాల విస్తరణ, జల సంపద వినియోగాల పద్ధతి మరింత సమన్వయం, జలవినియోగానికి సమర్థవంతమైన పద్ధతులు, సరైన పంటల ప్రణాళిక, సూక్ష్మజల వినియోగంలో క్రమబద్ధత వంటివి పాటించుటకు అవసరం ఎంతైనా వుందని పేర్కొన్నారు.

దరం పరిస్థితి క్షణంగానే వున్న 1960,1970 లనాటి ద్రవ్యోల్బణ రేటు [illegible] ప్రస్తుతం తక్కువేనని దీనిలో [illegible]. పోషకదరల సూచి 9.8 శాతం, వినియోగదారుల సూచి 9.6 శాతం పైచ్చెగాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు 8 మాసాలలో పరిశ్రమల నిర్వహణం 11 శాతం మేరకు యీ 8 మాసాలలో కనుపించింది పారిశ్రామిక వస్తువుల కల్పన విస్తృతం కావటం ఇటీవల సంవత్సరాలలో తీసుకున్న విధాన నిర్ణయాలు యిందుకు దోహదం చేశాయి. ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమల మౌలిక స్వభావంలో దీర్ఘకాలిక మార్పులు కూడా కారణంగా చెప్పవచ్చు. దీని మూలంగా వ్యవసాయంపై ఆధారపడడం తగ్గిపోతున్నది.

## ఆర్థిక సర్వేలో అందోళన

[illegible] ఉత్పత్తికరంగా వున్నట్లు 87-88 ఆర్థిక సర్వేలో తెలుపబడింది. పూర్తి సంవత్సరంలో పారిశ్రామిక ప్రగతి 8 శాతం దాటవచ్చు.

ఏప్రిల్ నవంబరులో పారిశ్రామిక రంగం 10.2 శాతం. ప్రగతి రేటు సాధించబడింది. ఇది నిదుపు అత్యధికం ఏడాదికి 8.5 శాతం. కనుక పెరుగుదల తృప్తికరమే.

ఉత్పాదక రంగంలో కూడా పెరుగుదల కలదు. పారిశ్రామిక పురోగతి పెరగటం వల్ల ఆర్థిక వాతావరణంలో మంచి మార్పులు వచ్చాయని యీ సర్వేలో పేర్కొన్నారు.

పారిశ్రామిక పుత్పత్తిపై దుర్భిక్ష పరిణామాలు రానున్న కొద్దిమాసాలలో కనుపిస్తాయని యీ సర్వే హెచ్చరిస్తున్నది.

దేశంలో క్రూడాయిల్ ఉత్పత్తి 87-88లో 304 లక్షల 60 వేల టన్నుల లక్ష్యాన్నిమించి జరుగవచ్చునని ప్రి-బడ్జెట్ ఆర్థిక సర్వే సూచిస్తున్నది.

ఈ సర్వే పార్లమెంటు ఎదుటవుంచారు. కుద్రి కర్మాగారాలలో 409 లక్షల 50 వేల టన్నుల లక్ష్యం కూడా అధిగమించడం సంభవం.

1987 ఏప్రిల్-డిసెంబరులో క్రూడాయిల్ పుత్పత్తి 226 లక్షల టన్నులు దాటింది. నిదుపు యిదే కాలంలో పుత్పత్తి 230 లక్షలటన్నులు.

ఈ కొద్ది తగ్గుదలకు కారణం తీర ప్రాంతాలలో పుత్పత్తి 3.2 శాతం తగ్గడమే. రిఫైనరీ పుత్పత్తి యిదే కాలంలో 353 లక్షల టన్నులు, ఇది నిదుపు 336 లక్షల టన్నులే.

సహజవాయువు పుత్పత్తి ఏప్రిల్ డిసెంబర్ కాలంలో 7.7బి. క్యూమీ. పున్నది. ఇదినిదుపటితో పోలిస్తే 16.7 శాతం అధికం. పుత్పత్తి, అన్వేషణ కార్యకలాపాలు ఉధృతం గావించబడ్డాయి.

ఎల్.పి.జి. చమురు పుత్పత్తి 87-88లో 560 వేల టన్నులమేరకు జరగాల్సి వున్నది. కాని యిది 530 వేలకు తగ్గవచ్చు. హజిరా ఎల్.పి.జి. కర్మాగారం వద్ద స్లిప్పేజ్ యిందుకు కారణ.

# "పంచాయితీ ఎన్నికలు మార్చి 10 తరువాతనే"

(రిగార్ కరస్పాండెంట్)
హైదరాబాద్, ఫిబ్రవరి 25 :
రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల ఎన్నికలలో పోలింగ్‌ను మార్చి 10వ తేదీ తరువాత నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఉపేంద్ర లాల్ వ్యాక్రహ్ అదేశించారు.

కడప మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ సి. రామచంద్రారెడ్డి తదితరులు దాఖలు చేసిన రిట్ పిటిషన్లపై ఆయన యీ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రకటన ప్రకారం మార్చి 6,8 తేదీలలో పోలింగ్ జరుగవలసి వుంది.

పిటిషనర్ దాఖలు తమదరఖాస్తులో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల నిబంధనలలో 3వ నిబంధనను సవరించటాన్ని సవాలు చేశారు, న్యాయమూర్తి వారి అంతర వాదనలను ప్రోత్సహిస్తూ ఎన్నికలలో నామినేషన్లు చెల్లుదాటు ప్రకటన తేదీకి, పోలింగ్‌తేదీకి మధ్య వున్న వ్యవధి ప్రచారానికి, యితర ఎన్నికల కార్యకలాపాలకూ చాలదనే వాదాన్ని అంగీకరించారు.

మార్చి 2వ తేదీనామినేషన్లచెల్లుదాటు ప్రకటనకు, 6,8 తేదీలు పోలింగ్‌కు ప్రభుత్వం నిర్ధారించింది, అయితే పోలింగ్ ముందురోజునే ప్రచారం నిలుపు చేయటంవల్ల ఇరవ్యవధి2 లేక 3 రోజులే వుంటుందని, అది ప్రచార కార్యాకలాపాలకు చాలదని పిటిషనర్ దాఖలు అరోపించారు.

ఈ రెండు తేదీల మధ్య కనీసం 8రోజులు వ్యవధి వుండాలని నిబంధనలు నిర్దేశిస్తున్నాయని, అందువల్ల పంచాయితీ ఎన్నికలు మార్చి 10వ తేదీ తరువాత ఎప్పుడైనా నిర్వహించాలని జస్టిస్ వ్యాక్రహ్ అదేశించారు.

## హైకోర్టు ఆదేశం

గత ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో రమ పేర్లు వున్నాయని, యీ సారి మాత్రం [illegible] తొలగించేయటంతో రమ పేర్లు తొలగించారని కొందరు చేసినఆరోపణపైపోలింగ్‌లో వారిని అనుమతించాలని ఆయన ఆదేశించారు.

## తాత్కాలిక వైద్యులకు రెగ్యులర్ వేతనాలు

నిరసరి గౌరవవేతనంపై ప్రభుత్వం నియమించిన తాత్కాలిక సివిల్ అసిస్టెంట్ సర్జన్లతో రెగ్యులర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు సమానంగా వేతనాలు, అలవెన్సులు యివ్వాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. రామస్వామి ప్రభుత్వాన్ని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం కొందరు సివిల్ అసిస్టెంట్ సర్జన్లను రోజుకు రు 50 వంపున, గిరిజన ప్రాంతాలలో అయితే రోజుకు రు 75 వంపున దిన సరి వేతనంలో నియమించింది.

వారు దాఖలు చేసినరిట్లను విచారించిన న్యాయమూర్తి వారికి రెగ్యులర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్లతో సమానంగా వేతనాలు, అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

# "తాను మూర్ఖుడేనట! మనమే జాగ్రత్తపడాలి"

ఉప్పల్, ఫిబ్రవరి26:
పి.సి.సి అధ్యక్షులు, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

ఈ ఉదయం ఉప్పల్ పురపాలక ఎన్నికల సభలో శ్రీ వెంగళరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చటానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకున్నదని హామీ ఇచ్చారు. పార్టీ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడానికి జరుగుతున్నకృషిలో తోడ్పడవలసిందిగా పౌరులను ఆయన కోరారు.

తెలుగుదేశం ప్రభుత్వ విధానాలను శ్రీ వెంగళరావు నిశితంగా విమర్శిస్తూ శ్రీ ఎన్. టి. అర్ హయాంలో రాష్ట్రం అన్నటికే ఎన్నో విధాలుగా వెనుకబడి పోయిందని వీడు ఇంకా కొనసాగితే రాష్ట్రానికి అధోగతేనని హెచ్చరించారు.

ఇతర రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి, నీరు అందజేసే పరిస్థితిలోఉన్న మనం నేడు ఈ రెండూ మనకేవలం పరిస్థితిలో ఉన్నామనీ వేనవికాలం వస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ఊహించుకోవలసిందేనని అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు కాషాయ వస్త్రాలు వేసికొని, 'అదిచేస్తా ఇది చేస్తా' అని ఎన్నో అశలుపెట్టి, చివరికి రాష్ట్రానికే కాషాయ వస్త్రాలు తొడిగి బూడిద ఇవ్వదలంచారనీ, ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించకపోతే రాష్ట్రానికి మోక్షం ఉండదనీ శ్రీ వెంగళరావు అన్నారు. ఒకవైపు అవినీతి నిర్మూలన కేవలం, కానీ అవినీతి కేంద్రమైపోయాడనీ, అంతరికన్నా ఆయనే అవినీతి పరుడనీ హైకోర్టు తీర్పు రుజువు చేస్తోందన్నారు.

"ఇటీవల ఒకసభలో శ్రీ రామారావు తమను "మూర్ఖుడు"గా అభివర్ణించుకున్నారు. ఆ పదాన్ని ఇతరులు వాడలేదు. స్వయంగా తాను ఎలాంటివాడో ఆయనే చెప్పుకున్నారు. ఇలాంటి మూర్ఖులపాలన మంచి రాష్ట్రాన్నికాపాడుకోవటానికి జాగ్రత్త ప్రజలు ఉండి" అని శ్రీ వెంగళరావు చెప్పారు.

తాను చేసిన తప్పులను ప్రజలు గుర్తిస్తున్నారని గ్రహించి శ్రీ రామారావు ప్రజల దృష్టిని మళ్ళించేందుకు చేసి

(మిగతా 2 వ పేజీలో)

# రంగంలో మిగిలిన రంగారెడ్డి అభ్యర్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 26:
రంగారెడ్డి జిల్లాలో ఐదు మునిసిపాలిటీల అధ్యక్ష పదవుల ఎన్నికకు నామినేషన్లు ఉపసంహరణ శుక్రవారం ఈ క్రింది అభ్యర్థులు రంగంలో మిగిలారు.

కూకట్‌పల్లి. సి. హనుమంతరావు (బి.జె.పి.) టి. శ్రీనివాసరావు (ఇండి) ఎం. పి. జాఫర్‌ఖాన్‌అలీ (మజ్లిస్) శంకర్ (కాంగ్రెస్-ఐ) అల్వాల్. అశోక్‌లాల్ (బి.జె.పి.) ఎస్. పి. [illegible] (కాంగ్రెస్-ఐ) [illegible] (శ.దే.)

ఉప్పల్ కలాన్- జి. రమేష్ (ఇండి) ఎస్. ప్రభాకర్ (బి.జె.పి) ఎం. కాంతయ్య (ఇండి) ఎస్.పి. పార్థసారథిరావు (ఇండి) ఎం. శివారెడ్డి (కాంగ్రెస్-ఐ) ఎస్. పి రారెడ్డి (తె.దే) కాప్రా. ఎస్. జనార్దనరెడ్డి (బి.జె.పి) రాజిరెడ్డి (కాంగ్రెస్(ఐ) కె. రామారావు (తె.దే) బి.ఎస్.జోస్ (సి.పి.ఐ) వికారాబాద్. ఎం. దేవదాస్ (కాంగ్రెస్-ఐ) సి. అనంతయ్య (తె.దే) ఎం సాయన్న (బి.జె.పి) చి. చంద్రం (మజిస్)

## ఆయుధాల స్వాధీనం

రంగారెడ్డి జిల్లాలో మండలాలకు జిల్లా ప్రకాశపరిషత్‌కు, గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నందువల్ల శాంతిభద్రతలనుకాపాడేందుకుఆయుధాలైనెన్నున్నింటిని సస్పెండ్‌చేస్తూ జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, శ్రీ సుధీర్ ఉత్తర్వు చేశారు. ఆయుధాలైనెన్నుదారులు తమ ఆయుధాలను సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని ఆయన కోరారు.

## జలగంకు నేను వ్యతిరేకిని కాను

రంగారెడ్డిజిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలో పోటీకి కాంగ్రెస్(ఐ) అభ్యర్థిగా నిర్ణయింపబడిన శ్రీ ఎం. చంద్రశేఖర్‌ను తాను వ్యతిరేకిస్తున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు [ఆంధ్ర పత్రిక కాదు) నిరాధారమైనవే కాక [illegible] దురుద్దేశంతో [illegible] మాత్రమే చంద్రశేఖర్ శ్రీ పి. రామిరెడ్డి సృష్టించారు. ఈ వార్తలు తనకు విస్మయం కలిగించాయని, శ్రీ చంద్రశేఖర్ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది తామేనని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సంగతిని గమనించి శ్రీ చంద్రశేఖర్ విజయానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తీవ్రవాది మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 26:
అదిలాబాద్ జిల్లా గుడ్లపేట అడవుల్లో పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో గుడ్డి తెలియని ఒక తీవ్రవాది మరణించాడు.

"గురువారం రాత్రి ఒక పోలీస్ బృందం ఈ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలిస్తూ ఒక సెలయేటి వద్దకు చేరుకున్నది. ఈలోగా కొందరు తీవ్రవాదులు అవతి ఒడ్డు నుండి కాల్పులు ప్రారంభించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా ప్రయోజనంలేకపోవడంతో ఆత్మరక్షణకు పోలీసులు కాల్పులు జరపగా ఒక తీవ్రవాది చనిపోయాడు"

# వాషింగ్టన్ ఒప్పందానికి అమెరికా గోతులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 26 :
అమెరికా సరికొత్త దూరశ్రేణి క్షిపణులను తయారుచేస్తోంది.

రష్యా నేత శ్రీ గోర్బచేవ్‌తో అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ కుదుర్చుకున్న ఒప్పందంవల్ల అమెరికా కొన్ని మధ్యంతర క్షిపణులను కోల్పోతోంది. ఆ లోటును భర్తీ చేసుకోవటానికి యిప్పుడు యీ కొత్త క్షిపణులను తయారు చేస్తున్నాడు.

దీనివల్ల ఒప్పందం లక్ష్యంపూర్తిగా దెబ్బతింటుందని రష్యా తీవ్రంగా విమర్శించవచ్చునని వాషింగ్టన్‌టైమ్స్ పత్రిక వ్రాసింది.

# ఈ రిజర్వేషన్లు దేశవ్యాప్తంకావు

హైదరాబాదు, ఫిబ్రవరి 26:
స్వంత రాష్ట్రంలో షెడ్యూలు కులాలు, తెగలవారిగా గుర్తింపుపొందిన వర్గాలు మరో రాష్ట్రంలో వారి తెగలకు కులాలకు అలాటి గుర్తింపు లేకుండే ప్రయోజనాలను డిమాండ్ చేయరాదని రాష్ట్ర హైకోర్టు తీర్పు చెప్పింది.

వారు షెడ్యూలు కులాలు, తెగలుగా ఆ రాష్ట్రంలో గుర్తింపబడలేదు కనుక స్వంత రాష్ట్రంలో అనుభవించే రాయితీలను అక్కడ పొందజాలరని రాష్ట్ర న్యాయమూర్తి శ్రీ సి.ఎ. చౌదరి తీర్పు చెప్పారు.

ముగ్గురువిద్యార్థులుఆంధ్రప్రదేశ్‌లో వృత్తి విద్యా కోర్సులలో తమను యీ ప్రాతిపదికపై ప్రవేశించనీయ లేదని వేసినరిట్లను ఆయన కొట్టి వేశారు. "వారికి ప్రవేశం నిరాకరించటం కతిపయ కావచ్చు. కానీ ఇది రాజ్యాంగ పరకం ప్రత్యక్ష చరితం' అని శ్రీ చౌదరి పేర్కొన్నారు.

"తమ స్వరాష్ట్రంలో షెడ్యూలు కులాలు, డాయలు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంతానం వారి తల్లిదండ్రులు మరో రాష్ట్రానికి బదిలీ అయినప్పుడు యీ సౌకర్యాలను పొందజాలక పోవటం విచార కరం. వాడు బదిలీ అయిన రాష్ట్రాలలో కూడా వ్యాని షెడ్యూలు కులాలు, డాయలు వారిగా పరిగణించాలని రాష్ట్రపతి ప్రకటన జారీ అయితే తప్ప యీ సౌకర్యం లభించదు", అని ఆయన అన్నారు.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి షెడ్యూలు కులాలు, డాయలు ప్రతిపత్తిని ఒక్క రాష్ట్రంలోనే కల్పించగలని భారతదేశం అంతటిలో ఎక్కడికైనా ప్రయాణించి పలుపనులు చేసే హక్కు అందరికీ వున్న యీ ప్రత్యేక ప్రతిపత్తి సర్వత్రా వర్తించవదని శ్రీ చౌదరి తీర్పు చెప్పారు.

# పార్టటైం కోర్సులుగా జవుళి, మెటలర్జీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 26
పాలిటెక్నిక్ విద్యార్థులకు మెటలర్జీ జవుళి కోర్సులలో 4 సంవత్సరాల పార్టటైం కోర్సులను ప్రవేశపెట్టే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని విద్యార్థులు సమ్మెవిరమించి తరగతులకు హాజరుకావాలని సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీడి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

ఆర్కిటెక్చర్‌లో కూడా పార్టటైం కోర్సు ప్రారంభించాలని విద్యార్థులు కోరారని వచ్చే సంవత్సరం నుంచి ఆర్కిటెక్చర్‌ను ప్రారంభిస్తామని ఆయన విలేకరులకు తెలిపారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 26:
రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాలను ఎదుర్కోవడానికి అడుపుచేయడానికి కేంద్రప్రభుత్వ సహాయాన్ని కోరినట్లు పోలీసుడైరెక్టర్ జనరల్ శ్రీ పి.ఎస్. రామమోహన్‌రావు తెలిపారు.

నక్సలైట్ల కార్యకలాపాలు నిరోధానికి కేంద్రం నుంచి పోలీసు సిబ్బంది అయుధాలను కూడా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

నక్సలైట్ల కార్యకలాపాలను నిరోధించడానికి కేంద్రం నుంచి వైర్‌లెస్ సెట్లు, వాహనాలను కూడా పొందుతున్నట్లు ఆయన చెప్పారు.

నక్సలైట్ల కార్యకలాపాల అడుపులో భాగంగా కేంద్రంనుంచి రప్పించే సి. ఆర్.పి. దళాలను ఆయా ప్రాంతాలలో ఉంచి ఈ కార్యకలాపాలను చూస్తున్న రాష్ట్ర పోలీసు సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వదలచుకున్నట్లు ఆయన తెలిపారు.

కేంద్రంనుంచిఅధునిక కంప్యూటర్లను కూడా తీసుకుంటున్నామని రవాణా గ్రాంటుక్రింద కేంద్రం నుంచివాహనాలను కూడా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

1990 సంవత్సరంనాటికిరాష్ట్రంలో సర్కిల్‌ఇన్స్పెక్టర్లకు నాలుగుచక్రాల వాహనాలను సమకూడుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రస్తుతం టెలిప్రింటర్స్ సౌకర్యం పొందుగురాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం ఏర్పడడానికి ఈ నెల 29న పొందుగు రాష్ట్రాల హోం మంత్రుల సమావేశం నగరంలో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

ఇటీవల నగరంలో జరిగిన పోలీసు అధికారుల సమావేశంలో పలు విషయాలను చర్చించి అనేక నిపాయలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

సాంఘిక ఆర్థిక సమస్యలను అసరాగా తీసుకొని రాజకీయ ఉద్దేశ్యాల కోసం నక్సలైట్లు తమ కార్యకలాపాలు సాగిస్తున్నారని ఆయన తెలిపారు.

ఐ.పి.ఎస్ కేడర్ అధికారుల ప్రమోషన్ల విషయంలో ఆసంతృప్తి ప్రబలిందనే వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు.

# నక్సలైట్లు నిరోధానికి

పోలీసు సీనియర్ అధికారుల మూడు రోజుల సమావేశంలో 'ఆస్తుల చోరీలు సంబంధించి దృష్టిని సారించడం జరిగిందని వాటిని నిరోధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని ఈ సమావేశంలో చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.

నేరాల పరిస్థితిని ఈ సమావేశంలో సమీక్షించామనీ నేరాలసంఖ్య పెరగడం జరిగిందని అయితే నేరాలకు పాల్పడిన మలాలను ఎక్కువ సంఖ్యలో పట్టుకోవడం కూడా జరిగిందని ఆయన అన్నారు.

1987లో 68వేల 748 నేరాలకు సంబంధించిన కేసులను నమోదు చేయడం జరిగిందని 1986లో 60 వేల నేరాల కేసులు రిజిస్టర్ చేసామని 10కోట్ల రూపాయల విలువగల ఆస్తులు వివిధ నేరాలలో పోతే 5కోట్ల రూపాయల విలువగల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

గత సంవత్సరం ఎన్‌కౌంటర్లలో 29 మంది నక్సలైట్ల 19 మంది పోలీసులు మరణించడం జరిగిందని ఆయన తెలిపారు.

నక్సలైట్ల కార్యకలాపాల అడుపుపాటు పరిశీలనకు సమన్వయం పరిష్కారానికి సీనియర్ పోలీసు అధికారుల సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

గత సంవత్సరం 1700 మంది నక్సలైట్లు అరెస్టు చేయడం జరిగింది. దాదాపుగా వివిధ కారణాల వల్ల బయటకురావడం జరిగిందని ఆయన తెలిపారు.

# కేంద్రమంత్రులతో సరికొత్త వ్యూహం

గత సంవత్సరం 1700 మంది పరిష్కారం చేయవలసిన అవసరాన్నిగుర్తించి ప్రస్తుతం గట్టి దూల నిష్పంది కొరతను గుర్తించి, కొన్ని ముఖ్యమైన పట్టణాలలో పోలీసు కంట్రోలు రూంలు, సెంట్రల్ నేర పరిశోధన కేంద్రాల ఏర్పాటు పరిష్కారం చేయవలసిన అవసరాన్నిగుర్తించి ఈ సమావేశం చర్చించినట్లు ఆయన తెలిపారు.

మహిళా హక్కుల పరిరక్షణ విధానాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మహిళలపై అత్యాచారానికి సంబంధించి 1987లో 36 వివాహితమైన మహిళల హత్యలకు సంబంధించిన కేసులను నమోదు చేసామని 1986లో ఈ విధమైన 27 కేసులకు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కట్నం కేసులు పరకట్నానికి సంబంధించిన హత్యలుగా నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

గత సంవత్సరం మహిళలు అత్మహత్యలుగా 235 కేసులను పరకట్న చేంపు కేసులుగా 395 కేసులను 448 కేసులను మానభంగాలుగా నమోదు చేయడం జరిగిందని శ్రీ రామమోహనరావు తెలిపారు.

పోలీసు యంత్రాంగం అధునీకరణ గురించి కూడా ఈసమావేశం చర్చించినట్లు ఆయన తెలిపారు.

మహిళా హక్కుల పరిరక్షణ విధానాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మహిళలపై అత్యాచారానికి సంబంధించి 1987లో 36 వివాహితమైన మహిళల హత్యలకు సంబంధించిన కేసులను నమోదు చేసామని 1986లో ఈ విధమైన 27 కేసులకు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కట్నం కేసులు పరకట్నానికి సంబంధించిన హత్యలుగా నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

గత సంవత్సరం మహిళలు అత్మహత్యలుగా 235 కేసులను పరకట్న చేంపు కేసులుగా 395 కేసులను 448 కేసులను మానభంగాలుగా నమోదు చేయడం జరిగిందని శ్రీ రామమోహనరావు తెలిపారు.

# గవర్నర్ ఖర్చు చర్చకు అతీతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
ఒక రాష్ట్ర గవర్నర్ కార్యాలయం బడ్జెట్ కేటాయింపుమించి వ్యయం చేసినప్పటికీ ఆ ఖర్చు గురించి పార్లమెంటుగానీ, రాష్ట్ర అసెంబ్లీగానీ చర్చించే అవకాశంలేదని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. రాజ్యాంగ నిపుణుడు, బీహార్ మాజీ స్పీకర్ అయిన శ్రీ రాధానందన్ ఝా ఈ విషయంగురించిన రాజ్యాంగపరమైన అంశాలను విశ్లేషించారు. అయితే ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కార్యాలయం "అపరిమిత వ్యయం"గురించి రాజ్య సభలో ప్రత్యేక ప్రస్తావనకు తెలుగు దేశం నాయకుని అనుమతించడంలో చైర్మన్ శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ ఇచ్చిన రూలింగ్‌పై నాటకీయంగా జరిగిన పరిణామాలగురించి వ్యాఖ్యానించ దానికి ఆయన నిరాకరించాడు.

బీహార్ రాజకీయాల్లో మూడుదశాబ్దాల అనుభవంఉన్న శ్రీ ఝా ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఆరుసార్లు ఎన్నికైనాడు. రాజ్యాంగంలోని 168వ ప్రకరణం ప్రకారం గవర్నర్ కార్యాలయం, శాసనసభ, విధాన పరిషత్‌ఉంటే అది కనీసం రాష్ట్ర లెజిస్లేచర్ ఏర్పరుచుం దని ఆయన అన్నాడు. గవర్నర్‌కు రాజ్యాంగరీత్యా లెజిస్లేటివ్ అధికారాలున్నాయనీ, పార్లమెంటులో రాష్ట్రపతిమాదిరేఒక రాష్ట్ర లెజిస్లేచర్‌లో గవర్నరు కూడా భాగమనీ ఆయన పేర్కొన్నాడు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం గవర్నర్ కార్యాలయం ఖర్చులు అమోదిత పద్దులకింకికవస్తాయే తప్ప, లెజిస్లేచర్ దీని మీద చర్చ జరిపే అవకాశం లేదని ఆయన తెలియజేశాడు. గవర్నర్ కార్యాలయ వ్యయం చర్చకు సమర్పించగానే లెజిస్లేచర్ ద్రవ్య వినియోగ బిల్లును అమోదించి, కన్సాలిడేటెడ్ నిధి నుంచి డబ్బు తీసుకోవడానికి అవకాశం కల్పించడం అనవాయితీ గనుక ఈ విషయంపై పార్లమెంటులో కూడా ఎవరూ చర్చించ కూడదని ఆయన అభిప్రాయపడ్డాడు.

ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోం దనీ, రాజ్యాంగంలోని 356వ ప్రకరణం ప్రకారం ఆ రాష్ట్రంలో రాష్ట్ర పతిపాలన అమల్లో లేదని శ్రీ ఝా ప్రస్తావించాడు. ఒకవేళ రాష్ట్రపతి పాలన అమల్లో ఉండిఉంటే లెజిస్లేచర్ అధికారాలు పార్లమెంటు అవలు జరుపుతుండే తప్ప అప్పుడుకూడా గవర్నర్ కార్యాలయం వ్యయాన్ని ప్రశ్నించే అధికారం పార్లమెంటుకు ఉండదని ఆయన పేర్కొన్నాడు. మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఫెడరల్ స్వరూపంపై ఆధారపడి పనిచేస్తున్నట్లు చెబుతూ అందులో లెజిస్లేచర్, పార్లమెంట్ విధులు స్పష్టంగా నిర్వచించారని ఆయన అన్నాడు. పార్లమెంటరీ సర్వం ప్రదాయాల నిర్వహణకు అనుగుణంగా ఈ రెండు విధాగాల మధ్య సామరస్య పూర్వకమైన సంబంధాలుండాలని సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పు ఇవ్వడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ పరిస్థితి దిగజారితే మొత్తం పార్లమెంటరీ వ్యవస్థే కుప్పకూలిపోయి, అరాచకమయ స్థితి నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు.

# ఎన్.ఎస్.యు.ఐ. నుంచి శ్రీనివాస్, ఆనంద్ బహిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 26
గాంధీభవన్‌లో గురువారం మధ్యాహ్నం భారతీయ జాతీయ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాజకుమార్ పటేల్‌పైనరసమైన ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర రెడ్డిపైన జరిగిన దాడి సంఘటన వెనుక రాజకీయంతమైన పదవులలో ఉన్న కాంగ్రెస్(ఐ) నాయకుల హస్తమున్నదని ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఏ.సుధాకరరెడ్డి ఆరోపించాడు.

శుక్రవారంనాడు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ దారుణ సంఘటనకు పాల్పడిన వ్యక్తులపేర్లతో సహా వివరాలతోకూడిన నివేదికను ఎఐసిసి(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీకి ఎన్.ఎస్.యు.ఐ. అఖిలభారత అధ్యక్షుడు శ్రీ మనేష్ తివారికి త్వరలో సమర్పిస్తానని తెలిపాడు.

ఈ దారుణ హింసాయుత సంఘటనను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలిపాడు.

ఈ సంఘటనకు పాల్పడిన ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. ఎల్. శ్రీనివాస్‌ను కార్యవర్గ సభ్యుడు శ్రీ జి. ఆనంద్‌ను ఆరేళ్ళపాటు ఎన్.ఎస్.యు.ఐ. నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపాడు.

ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తులపై తదుపరి చర్యను ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు శ్రీ మనేష్ తివారి తీసుకుంటారని ఆయన తెలిపాడు.

కొంతమంది కాంగ్రెస్ (ఐ) స్వార్థపర శక్తులు సంఘ విద్రోహశక్తులతో కుమ్మక్కై రాజకీయంగా నన్ను అంతం చేయడానికి ఈ కుట్రపన్ని ఒక పథకం ప్రకారం దాడిచేశారని ఆయనఅన్నాడు. తమపై దాడి నీతిబాహ్యమైన చర్య అని విరికిపందల చర్య అని ఆయన అన్నాడు.

ఎన్.ఎస్.యు.ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజకుమార్ పటేల్ బెంగుళూరు వెళుతూ ఎన్. ఎస్. యు. ఐ. రాష్ట్ర సభ్యత్వ ఫారాలను తీసుకునిపోదామని హైదరాబాద్‌లో ఆగి గాంధీభవన్‌కు వచ్చానని ఆయన అన్నాడు.

కొంతమంది ఎన్. ఎస్, యు. ఐ సభ్యులు ఆయనపట్ల ఒత్తిడిచేసి తమతో ప్రసంగించవలసిందిగా కోరారని అయితే దాడికి కత్రలతో ఉపక్రమించారని ఆయన తెలిపాడు.

ఈ దాడిలో తన తలకు గాయాలైనాయని అడుకుట్లు శ్రీ రాజేంద్రకుమార్ పటేల్‌కు 5కుట్లు డాక్టర్లు వేశారని ఆయన అన్నాడు.

# లక్ష్మీపుత్రుడిఅవతార పురుషుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
అవతార పురుషుడుగా పూజలందుకునే చంద్రస్వామికి యూరప్‌లో కోటిపది లక్షల డార్లర్ల బ్యాంక్ అకౌంటుతో పాటు అనేక అంతర్జాతీయ లావాదేవీలతో ప్రమేయం ఉన్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. చంద్రస్వామి నివాసంలోనూ,ఢిల్లీ,బెంగుళూరు, మద్రాసు, కలకత్తా, హైదరాబాద్ వంటి నగరాలలో ఉన్న ఆయన బంధువుల నివాసాలలోనూ అదాయం పన్ను శాఖ దాడుల పరంపర నిర్వహించింది. 70 లక్షల రూపాయల విలువజేసే నగదు, నగలు, ఇంకా అనేక కోట్ల రూపాయల విలువజేసే బినామీ లావాదేవీలను వెల్లడిచేస్తున్న పత్రాలు ఈ దాడుల్లో దొరికాయి. బినామీ పేర్లమీద పెట్టిడిపి బెంజ్, దాట్సన్, మారుతికార్లు, 80 బ్యాంక్ అకౌంట్లు కూడా పట్టుబడ్డాయి. వీటి విలువ అందనా వెయ్యడంలో పన్ను అధికారులు నిమగ్నమై ఉన్నారు.

దాడుల జ్ఞపిన నిబ్బంది 11లక్షల్లు ఇంకా తెరవని మూడలేదు. యూరప్ బ్యాంక్ ఒకటి ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా చంద్రస్వామి నివాసంలో దొరికింది. అయితే బ్యాంకు అకౌంటు ఎవరిపేట మీద ఉన్నదీ తెలీలేదు. దాడుల్లో దొరికిన ఒకరైకీలో ప్రఖ్యాత ఆయుర్ విజ్ఞాన భాస్కోగితో సహా అంతర్జాతీయ ప్రముఖులు పలువురి పేర్లు ఉన్నాయి. యూరప్, అమెరికాలలో పలునగరాలలో బాసోగి 'టెలిఫోన్ నంబర్లు కూడా రైకీలో దొరికాయి, దాడులు జరిగిన ఒక ఇంట్లో అయితే ఎయిర్‌బాగ్ నిండా పత్రాలు దొరికాయి. మరోఇంట్లో రు.11లక్షల ఖరీదు చేసే ఆభరణాలు కనిపించాయి. అయితే ఆ ఇంట్లో ఉంటున్న వాడు కాసు ఇల్లు మార్చేసట్లు తమపు మీద కానిపోయాడు.

దాదాపు కోటిరూపాయల పైగా సినిమాల్లో పెట్టుబడి పెట్టినట్లు నిరూపించే పత్రాలు దొరికాయి. చట్టవిరుద్ధమైన లావాదేవీలు పెద్దఎత్తున జరిగాయని నిరూపించే చిట్టాలు, పుస్తకాలు, బ్యాంకుమెమోలు దొరికాయి. చంద్రస్వామికి అత్యంత సన్నిహితుడైన 'మామాజీ' అగర్వాల్ వివాహంలో లెక్కల్లో చూపని అదాయం పెట్టి కొన్న ఆభరణాలు పట్టుబడ్డాయి. నోయిడాలో మామాజీ పెద్ద ఫాక్టరీ కట్టిస్తున్నట్లు చెబుతున్నాడు. ఈ వ్యాపార పేత్త తన ఆదాయం పన్ను రిటర్న్‌లో అతి తక్కువ అదాయం చూపుతున్నందు వల్ల ఈయన తన ఫాక్టరీకి ధారీఎత్తున విదేశీ యంత్రాలు ఎలా కొనుగోలు చేస్తున్నారన్న విషయం ప్రస్తుతం దర్యాప్తులో ఉంది.

# సరిహద్దు భద్రతా దళంలో నియామకం

అనంతపురం, ఫిబ్రవరి 26 :
సరిహద్దు భద్రతా దళంలోకి కానిస్టేబుళ్ళ రిక్రూట్‌మెంట్ కార్యక్రమం మార్చి 1, 2 తేదీలలో అనంతపురంలో చేపట్టబడుతుందని బెంగుళూరులోని కమాండెంట్, శిక్షణాధికారి శ్రీ పి.ఎస్. మోరే చెప్పారు. 10వ తరగతి, ఎస్. ఎస్. సి. మెట్రిక్‌లో ఉత్తీర్ణులై 18 నుండి 22 సంవత్సరాల మధ్య వయస్సుగల అభ్యర్థులు అర్హులు. ఎస్.సి. ఎస్.టి. అభ్యర్థులకు వయస్సులో సడలింపు గలదు. ఇతర వివరాలకు అనంతపురంలోని సైనిక్ సంక్షేమ అధికారిని సంప్రదించవచ్చును.

# సర్దుకుపోండి లేదావిడిపోండి; అంతేతప్ప శిక్షించాలనిఅడక్కండి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :
వివాహితుడు వ్యభిచరిస్తే అతన్ని ప్రాసిక్యూట్ చేయించే హక్కు భార్యకులేదు. ఎందుకంటే భార్య తప్పుదారి త్రొక్కితే ఆమెను శిక్షించడానికి అతనికి అలాంటి హక్కులేదు.

కనుక యీ విషయంలో వివక్షకు తావు లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చట్టం ఆమెకు ఎలాంటి హక్కు యివ్వడంలేదు.

డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ భగవతీ, శ్రీ ఎం. ఎం. దత్ ఒక రిట్ దరఖాస్తు కొట్టివేస్తూ ఆ విధంగా తీర్పునిచ్చారు. శ్రీమతి వి. రేవతి అదావా దాఖలు చేశారు. భార్యభర్తలు యిద్దరికి సమాన న్యాయసూత్రం వర్తించాలని కోర్టు తమ తీర్పులో పేర్కొన్నది. శిక్షాస్మృతి సెక్షన్ 198 (2) పరిధికి బయటి ఎలాంటి వివక్షత ఏవరి పట్ల చూపబడలేదని తెలిపింది.

సర్దుకు పోవడానికి, విడిపోవడానికి హక్కున్నపుడు భర్తను క్రిమినల్ కోర్టులో ఎందుకు శిక్షించరాదని శ్రీమతి రేవతి వాదించారు. భర్తకు హక్కులేనంత మాత్రాన భార్యకు ఆ హక్కు ఎందుకుండరాదని ప్రశ్నించింది. ఒకరిపై వొకరు యిలాంటి విషయాలలో కోర్టులో కేసులు దాఖలు చేసే అధికారంలేదని చట్టం అనుమతించ దగదు లేదని న్యాయమూర్తులు భావించారు.

ఇటువంటి నేరంలో బయటి మనిషి శ్రీ అయితే శిక్షించడం జరగడం లేదని తెలిపింది. సెక్స్ ఆధారంగా వివక్షత చూపరాదని సూచించింది సర్దుబాటు చేసుకునేట్లు లేదా విడిపోయేట్లు మాత్రమే చట్టం చేయగలదు గాని శిక్షించడానికి అధికార మివ్వడం లేదని స్పష్టం చేసింది.

# జిలగం హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)
పోని సమస్యలపై కేంద్రాన్ని దుయ్యబట్టడం ప్రారంభించారనీ, అయితే ప్రజలు తెలివి తక్కువవారని అనుకోవడం అజ్ఞానమే అవుతుందని శ్రీ వెంగళరావు చెప్పాడు.

కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్టు ప్రతివారికి ఇవ్వడం సాధ్యం కాదన్నీ, అయా ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను తెలిసికొన్న తర్వాతనే టిక్కెట్లు ఇచ్చామనీ అందువల్ల టిక్కెట్లు రాని వారు నిరాశ చెందకుండా, పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలనీ, తెలుగు దేశం ప్రభుత్వం అవినీతిని ప్రజల దృష్టికి తీసుకుపోవాలనీ, కాంగ్రెస్ విధానాలను, కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకురావాలనీ శ్రీ వెంగళరావు కోరాడు.

ఈ ఎన్నికలు తెలుగుదేశానికి గుణపాఠం చెప్పడానికి ప్రజలకు మంచి అవకాశం ఇస్తున్నాయనీ, యీ అవకాశాన్ని విడనాడవద్దనీ పాడలకు ఆయన విజ్ఞప్తి చేసాడు.

పోలీసుల చర్యను విమర్శిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేస్తున్నారనీ, ఈ పద్ధతి వారు విడనాడాలనీ, లేకపోతే వారికి కూడా తెలుగుదేశం పార్టీ వారిగతే పడుతుందనీ శ్రీ వెంగళరావు చెప్పాడు.

# ధర్మవరం యు.ఐ.ఐ అభివృద్ధి

ధర్మవరం ఫిబ్రవరి 26 :
వ్యక్తిగత భీమాపథకం, ప్రమాద భీమా పథకం వంటి పథకాలలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్సు అభివృద్ధి సాధించినట్లు ధర్మవరం బ్రాంచి కార్యదర్శి శ్రీ లేటేటి వేంకటేశ్వర్లు తెలిపాడు.

ధర్మవరంలో ఈ శాఖను 1985 జూలై 21వ తేదీన ప్రారంభించినట్లు అయన తెలిపాడు. ధర్మవరం డివిజన్ కడిరి, సత్యసాయి, చెన్నెకొత్తపల్లి, ధర్మవరంలోని బ్రాంచిలూ తమ పరిధిలో వున్నాయని చెప్పాడు. 1985వ సంవత్సరంలో రు186000 భీమా వలన వచ్చిన ఆదాయం కాగా వీటిలో రు1,04,000లు గ్రామస్థాయిలో భీమా చేయించాడు.

1986వ సంవత్సరంలో రు. 2,[illegible] రు2,98000లు గ్రామస్థాయిలో చేయించాడు. నష్ట పరిహారం క్లయిమ్‌లను రు.44,000 చెల్లించాడు. 1987వ సంవత్సరంలో 11లక్షల రూపాయల భీమా చేయించాడు, దానిలో గ్రామీణ స్థాయిలో రు. 5,19.000 భీమా చేయించగా రు.89,000 క్లయిమ్స్‌కు పరిహారంగా చెల్లించడం జరిగిందని అసిస్టెంట్ శ్రీ వి.శివప్రసాద్ తెలియజేశాడు. (కం)

# శ్రీరామకృష్ణ విద్యాలయం వార్షికోత్సవం

ఆలేరు, ఫిబ్రవరి 26 :
స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం తన చతుర వార్షికోత్సవాన్ని జరుపుకొంటూ శ్రీరామకృష్ణ పరమహంస 153వ జన్మదినోత్సవాన్ని కూడా జరిపింది. ఈ కార్యక్రమానికి శ్రీరామకృష్ణ మఠము హైదరాబాద్ నుండి పూజ్యశ్రీ స్వామిపరమార్థానంద ముఖ్యఅతిథిగా వచ్చారు.ఆలేరు సింగిల్‌విండో చైర్మన్ శ్రీ యర్రం రాంకోట్టిరెడ్డి అధ్యక్షత వహించాడు. మొదట ప్రధానాచార్యులు శ్రీ బండిరాజుల శంకర్ స్వాగతం చెప్పాడు. ఈకార్యక్రమము లో స్వామిపరమార్థానంద మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ పరమహంస మతం మానవతా మతమని చెప్పారని ఏనలో పనల అజ్ఞానంతో కలహించకొనుట సరికాదని హితవు చెప్పాడు.

శ్రీరామకృష్ణ పరమహంస, వివేకానందుల జీవితచరిత్రలను చదివి వాటిని విద్యార్థులు పరియ తల్లిదండ్రులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పాడు. శ్రీరాంకోటిరెడ్డి మాట్లాడుతూ విద్యయొక్క ప్రాధాన్యాన్ని వివరించాడు. ప్రధానాచార్యులు శ్రీశంకర్ పాఠశాల నివేదికను సమర్పించాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శారీరక తదితర ప్రదర్శనలు జరిపారు. గెలుపొందినవిద్యార్థులకుపరమార్థానందతి బహుమతి ప్రదానం చేశాడు. శాంతి మంత్రముతో కార్యక్రమము ముగిసింది.

# ఎదురు కాల్పుల్లో బందిపోటు ముఠాకు చెందిన 5గురి మృతి

పాట్నా, ఫిబ్రవరి 26 :
నగరంలోని అరంగంజ్ ప్రాంతంలో పోలీసులకు, ఒక బందిపోటు ముఠాకు మధ్య జరిగిన ఘర్షణలో ముఠాకు చెందిన అయిదుగురు మరణించారు. ఈసంఘటన బుధవారం నాడు జరిగింది.

సీనియర్ ఎస్.పి. శ్రీ బి.డి.రాం దీనిగురించి వివరిస్తూ, తమకు అందిన సమాచారంప్రకారం ముఠాపై దాడిచేసి వెంటాడామని వారు కాల్పులు జరపగా తాము కూడా ఎదురు కాల్పులు జరిపామని యీ సంఘటనలో ముఠాకు చెందిన అయిదుగురు మరణించారని ఒక పోలీసు కూడా మరణించాడని తెలిపాడు చనిపోయిన దుండగులకు బందిపోటు దొంగరాజాల హత్యలు వంటి ఇతర నేరాలతో సంబంధం వుందని వారు కొరకు యిప్పటికే గాలిస్తున్నామని అయన అన్నాడు

# 'సింగిల్ విండో'లో క్రిమిసంహారకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 26:
రైతులకు కత్తి క్రిమిసంహారక మందుల బెడద తొలగించడానికి క్రిమిసంహారకమందులను అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్, సింగిల్‌విండో సంస్థల ద్వారా విక్రయించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు చెప్పాడు.

కత్తి క్రిమిసంహారక మందులు తయారు చేస్తున్నారనే ఆరోపణలపై ఇటీవల 21 పారిశ్రామిక యూనిట్ల లైసెన్సులు రద్దు చేసినట్లు శ్రీ నాగేశ్వరరావు శుక్రవారం పచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పాడు.

1987లో వ్యవసాయాధికారులు,లిసెన్స్ ఎన్ ఫోర్స్‌మెంట్ సిబ్బంది క్రిమిసంహారక కత్తి మందులు విక్రయిస్తున్న పోరపై దాడులు జరిపి 133 కేసులు పెట్టారని అందులో 91 మందిపై ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెల్పాడు.

ప్రకాశం జిల్లా ప్రత్తి రైతుల దైన్యస్థితి గురించి మంత్రి ప్రస్తావించి, విస్తారంగా క్రిమి సంహారక బొడవాల వాడకం కాయతొలుచు పచ్చపురుగు వ్యాప్తివల్ల పంట దెబ్బతిన్నదని అన్నాడు. రైతులు పరుసగా నాలుగేళ్లు పంట నష్టంవల్ల తీవ్ర యిబ్బందులకు గురి అయ్యారని చెప్పాడు.

క్రిమిసంహారక మందులను కత్తి చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోడానికి వీలుగా, కేంద్ర చట్టంలో సవరణలు చేయవలసిందిగా ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశారని శ్రీ నాగేశ్వరరావు తెల్పాడు.

కాయ తొలుచు పచ్చపురుగు వ్యాప్తిని నిరోధించడానికి పైర్లసరళీకరించాలని, ఈ వ్యాధి 150 పైర్లకు వ్యాపిస్తున్నదనీ, అయితే పరిపంటకు ఈ తెగులు ప్రమాదంలేదని ఆయన అన్నాడు.

# విద్యుత్ సరఫరాపై సర్పంచుల ఆగ్రహం

ఆలేరు, ఫిబ్రవరి 26 :
ప్రభుత్వం రైతు దేశానికి వెన్నెముకఅనిప్రకటన చేస్తుందే తప్పరైతు సంక్షేమానికి చేస్తున్నదేమీ లేదని, పరిపంటకు దోమ, అగ్గిమొదలైన తెగుళ్ళు వ్యాపించిన ఈ సమయంలో వ్యవసాయాధికారులు సరియైన నిర్ణయాలు తీసుకొని రైతులకు తెలపకపోవడం వల్ల విపరీతమైన నష్టం కలుగుతోందని గొనుకొండ సర్పంచు శ్రీ వైరాంరెడ్డి మండల పర్వసభ్య సమావేశంలో అన్నాడు.

పశాలంలో సబ్సిడీ ఎరువులు అందడంలేదని, వ్యవసాయశాఖ వారిస్తున్న సబ్సిడీ క్రిమిసంహారకమందులు తమ గ్రామంలో ఒకే షటుందాకి చెందిన తొమ్మిది మందికివ్వడం సబబేనా అని అమ్మనబోలు సర్పంచు శ్రీ జి. శాంతిరెడ్డి ప్రశ్నించాడు.

చిన్నకాడు పన్నకాడు రైతుల కోసం ఆలేరు మండలానికి కేటాయించిన 77వేలో రెవిన్యూ గ్రామాలకు నాలుగువేల చొప్పున కేటాయించి శేషాడు గ్రామాలకు మిగిలిన డబ్బు కేటాయించడం సరికాదని, శేషాడు గ్రామాలకు తగ్గించి రెవిన్యూ గ్రామాలకు ఎక్కువ డబ్బు కేటాయించాలని ఇక్కుర్తి సర్పంచు శ్రీ డి. గాల్‌రెడ్డి డిమాండు చేశాడు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రెవిన్యూ గ్రామానికి నాలుగు వేలివ్వడం జరుగుతోందని వ్యవసాయాధికారి శ్రీ చంద్రశేఖర్ చెప్పాడు.

రోజుకు ఆరు గంటలు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెబుతున్నా పది గంటలు నిలిపి వేయడంవల్ల గ్రామాల్లో అంధకారం నెలకొంటున్నదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కుర్తి మంథపురి, బహుదూర్‌పేట, దిలావర్‌పూరంలలో నాలుగు ట్రాన్సుఫార్మాలకు ఓకేహెల్పరుండడం వల్ల పశాలలో సేవ చేయలేకపోతున్నారని. అదనంగా మరో హెల్పరును నియమించాలని మంథపురి సర్పంచు శ్రీ కర్రె ఎల్లయ్య తెలిపాడు. కొల్లూరు గ్రామంలో డి.టి.లు కట్టి ఎంతో కాలమైనా కనెక్షనులు ఇవ్వడం లేదని సర్పంచు శ్రీ జె.లక్ష్మీనరసింహారెడ్డి అన్నాడు. హెల్పర్లు స్థానికంగా ఉండడంలేదని దానివల్ల రైతులకు నష్టం జరుగుతోందని గ్రామాలలో విద్యుత్ సహాయకులుగా స్థానికులనే నియమించాలని సర్పంచులు కోరారు.

మంథపురి - ఇక్కుర్తి రోడ్డు నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేయాలని శ్రీకర్రె ఎల్లయ్య విజ్ఞప్తి చేశాడు.సమావేశంలో పాల్గొన్న సామాజిక అటవీ శాఖాధికారి శ్రీ ప్రభాకర్‌రెడ్డి చెట్లను పెంచాల్సిన అవశ్యకతను వివరించాడు. నల్లగొండ జిల్లాకు అడవుల పెంపకంకోసం 40 కోట్లు స్వీడన్ ప్రభుత్వం సహాయంగా అందించిందని ఆయన చెబుతూ ఇప్పటికి జిల్లాలో నర్సరీ తొటల పెంపకానికి 40 లక్షలు కాగా ఆలేరు మండలంలో లక్షఅరవై వేలు కేటాయించినట్టు తెలిపాడు. శిం మండలంలో పండ్ల తోటల పెంపకం. దిలావర్‌పురం షాదాబిపేట, కొలనుపాక కొల్లూరు గ్రామాల్లో జరుగుతున్నదని డి.ఎఫ్.ఒ చెప్పాడు. శ్రీఎస్. ఎట్టయ్య అధ్యక్షత వహించాడు, ఎం.డి.ఒ శ్రీ ఎం, ప్రభాకర్‌రెడ్డి కూడా పాల్గొన్నాడు. (కం)

# "వ్యవసాయ అవినీతి"తో పోరాటానికి మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 26 :
వ్యవసాయ శాఖలో అవినీతిని నిర్మూలించి స్వచ్ఛమైన పాలన ఉండేట్లు చూడడంలో పూర్తి మద్దతు ఇస్తామని తెలంగాణా వ్యవసాయ అధికారుల సంఘం ప్రకటించింది.

తమ సంఘం వ్యవసాయ శాఖలో జరుగుచున్న అక్రమాల గురించి అవినీతిపరులైన అధికారుల గురించి, వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు ఇదివరకే తెలియనట్లు సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

అయితే ఈ విధంగా తెలిపిన నేరానికి గాను సంఘం అధ్యక్షుడు శ్రీఅనంతరెడ్డిని పేదింపుచర్యగావరంగల్ నుంచి అదిలాబాద్ జిల్లాకు బదిలీ చేసినట్లు వివరించాడు. ఇది వ్యవసాయ శాఖలో అవినీతి పరులకు ఉన్న శక్తిని రుజువు చేస్తున్నదని, నిజాయితీపరులైన అధికారుల పట్ల ఎప్పుడు ఇంతే జరుగుతున్నదని ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ సంఘటనలన్నింటి దృష్ట్యా తగిన అధికారులో విచారణ జరిపించి నిజాయితీగల అధికారులలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలని దోషులను శిక్షించాలని సంఘం ప్రభుత్వాన్ని కోరగలదని అధ్యక్షుడుశ్రీ అనంతరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ టి. అంజయ్య తెలియజేశారు.

వ్యవసాయశాఖలో కలుషితమైన వాతావరణాన్ని సరిదిద్ది ప్రజల్లో ఉన్న అపోహలను దూరం చేయాలని, ఏ అధికారి అయిన ఇంచుమించు అర్థం తగిలితే తమసంఘం ప్రజాప్రయోజనాలనుకాపాడడానికి ప్రభుత్వాన్ని సమర్థించగలదని స్పష్టంచేశారు.

సూటిగా నిర్మొహమాటంగా పనిచేసే వ్యవసాయశాఖ, కమీషనర్ శ్రీఎస్.కె. అరోరా, అవినీతిని నిర్మూలించేందుకు కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు, వ్యవసాయ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావుల పట్ల తమకు పూర్తి నమ్మకం ఉందని వారు తెలిపారు.

## రైల్వేబోగీ విరాళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : రవీంద్రనాథ ఠాగూర్ చివరిసారిగా ప్రయాణించిన ఒక రైల్వే బోగీని బోల్‌పూర్‌లో ప్రదర్శించేందుకు విరాళంగా ఇవ్వాలని రైల్వేశాఖ నిర్ణయించింది. కాంతినికేతన్ జాతీయ అక్కడ నలకొని వుంది.

రవీంద్రనాథ ఠాగూర్ చివరిసారిగా ప్రయాణించిన రైల్వేబోగీని మ్యూజియమ్‌గా తరలించే ప్రతిపాదన పశ్చిమబంగా ప్రభుత్వ పరిశీలనలో వున్నదా అని ప్రశ్నకు రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రావు నిందియా బుధవారంనాడు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో స్పష్టంగా జవాబు చెప్పాడు.

కలకత్తా మెట్రో రైల్వేలు నిర్వహణకు ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుందని మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపాడు.

# జోగిపేటలో కోర్టుల బహిష్కరణ

జోగిపేట ఫిబ్రవరి 26 :
ఢిల్లీలో న్యాయవాది పై ఇటీవల జరిగిన దాడికి నిరసనగా మెదక్ జిల్లా జోగిపేట లోని మున్సిఫ్ కోర్టులో 19వ న్యాయవాదు లంతా కోర్టుకు హాజరై ఎలాంటి వ్యవహారాలు జరుగ కుండా బహిష్కరించినట్లు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. తెలిపాడు.

# జాతరలో మాంసం మద్యం అమ్మకం

జోగిపేట, ఫిబ్రవరి 26 :
మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి సమీపంలో ఈ నెల 15వ తేదిన ప్రారంభమైన ఏడు పాయల జాతరలో మాంసం మద్యపానీయాలు అమ్మరాదని ప్రభుత్వం ఆంక్షలు విధించినా యదేచ్ఛగా అమ్ముతున్నట్లు తెలిసింది.

ఈ జాతరకు రాష్ట్రానలు మూలనుండిలక్షలాది ప్రజలు రావడంతోనిత్యు కలుషితమై కొందరికి అనారోగ్యం సంభవించినట్లు తెలిసింది. చిన్న చిన్న మత్తపానాలుజేబుదొంగతనాలుకూడాజరిగాయి ఇలా జరుగడానికి పోలీసులు, వారంటిట్లు తక్కువగా ఉండడమే కారణమని మంచి నీటి ఎద్దడి ఎదుర్కొంటుందని వస్తున్నదని జాతరలో ఉన్న కొంత మంది ప్రజలు తెలిపారు.

ఈజాతరసందర్భంగా ప్రత్యేకఅరిటిసి బస్సులు నడుపుతున్నారు. మెదక్ జిల్లా డి.వి.యం శ్రీజాలార్జున్ పర్యవేక్షించడానికి వచ్చి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం వర్షాలకే గాక గ్రామీణ ప్రాంతాలకు కూడా బస్సులు నడుపుతున్నామని ఆటో ట్రక్కుల ద్వారా జాతరలో నీటిని సరఫరా కూడ చేస్తున్నామని చెప్పాడు. (కం)

# వనపర్తిలో విద్యార్థుల పికెటింగ్

వనపర్తి, ఫిబ్రవరి 26 :
భారత విద్యార్థి సమాఖ్య అధ్వర్యాన బి. సి విద్యార్థుల ఉపకార వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మండల కార్యాలయం వద్ద 200 మంది విద్యార్థులు పికెటింగు చేశారు. మండలాధికారికి మహజరు సమర్పించారు. అన్ని రకాల రుసుంలు మాఫీ చేయాలని స్కూలు విద్యార్థుల ఉపకార వేతనాల పరిమితి రు. 200 లకు కళాశాల విద్యార్థులకు రు 250 లకు పెంచాలని డిగ్రీ ప్రథమ సం. పాఠ్య గ్రంథాలు మార్కెట్లోకి విడుదల చేయాలనిస్కూలు విద్యార్థులకు సబ్సిడీ నూనెలు క్రింద యిచ్చే నగదు పెంచాలని అందులో కోరారు.

తదనంతరం జరిగిన సభలో జి. పద్మలేటి ప్రసంగిస్తూ విద్యార్థుల సమస్యలు వివరించారు. కార్య

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## భూసేకరణ ప్రకటన

ఆర్. సి. నెం. యల్. ఎ. 5/2292/83 తేది : 17-2-88

భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు ఈ విధంగా తెలియజేయుచున్నారు. దిగువ కనబరచిన (2-00) ఎకరములు (కొద్ది తేడాలతో) గల భూమిని కోడేరు మండలము బసవాయిపల్లి గ్రామములో హరిజనులు/వెనుకబడిన వారికి/గిరిజనులకు మరియు ఇతరులకు వారి కొరకు అదే చట్టము సెక్షను 3, 7ం క్రింద మండలాధికారిని నియమించడమైనది. వారు సదరు చట్టము క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అదేచట్టము సెక్షను 17లోని పతసెక్షను (1) మరియు (2) క్రింద సదరు భూమి సేకరణకు అధికారము చేపట్టవలసినదిగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు ఇచ్చినారు. మరియు అదే చట్టములోని సెక్షను 9(1)వ సెక్షను ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజుల తర్వాత సదరు భూమిని స్వాధీనపరచుకోవలసినదిగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు గారు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను కోడేరు మండలాధికారి వారి కార్యాలయములోవున్నది. ఆసక్తి గల వారు ఆఫీసు పనివేళలలో ఎవరయిన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలము : కోడేరు గ్రామం : బసవాయిపల్లి

| భూమి వివరణ మాగాణి లేక మెట్ట ఇనాము లేక పోరంబోకు సర్వే నం. | పట్టాదారు పేరు | అనుభవదారు పేరు | సేకరించిన నిస్తీర్ణము |
|---|---|---|---|
| బుష్కి పట్టా సర్వే నెం. | 1) సర్వశ్రీ గొల్లనక్క ఈరన్న<br>2) " కుశలన్న<br>3) " రాములు<br>4) " మనయ్య<br>5) " చిన్న మనయ్య | | 2.00 ఎ. |

సం. సి.ఆర్. బిస్వాల్ ఐ.ఎ.ఎస్.
జిల్లా కలెక్టరు, మహబూబ్‌నగర్

తెలుగు సమాచారం Ro. No. 17.88/MNR/Adl/C1/87

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## భూసేకరణ ప్రకటన

ఆర్. సి. నెం. యల్. ఎ. 3/400/83 తేది : 14-2-88

భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు ఈ విధంగా తెలియజేయుచున్నారు. దిగువ కనబరచిన (1-60) సెంట్లు(కొద్ది తేడాలతో) గల భూమిని మద్దూర్ మండలము ఎర్రగొల్లతాండ H/o రేనెవాట్ల గ్రామములోహరిజనులు/వెనుకబడినవారికి/గిరిజనులకు/మరియు ఇతరులకు వారి కొరకు అదే చట్టము సెక్షను 3, 7ం క్రింద మండలాధికారిని నియమించడమైనది. వారు సదరు చట్టము క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అదేచట్టము సెక్షను 17లోని పతసెక్షను (1) మరియు (2) క్రింద సదరు భూమి సేకరణకు అధికారము చేపట్టవలసినదిగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు ఇచ్చినారు. మరియు అదే చట్టములోని సెక్షను 9(1)వ సెక్షను ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజుల తర్వాత సదరు భూమిని స్వాధీనపరచుకోవలసినదిగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు గారు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను మద్దూర్ మండలాధికారి వారి కార్యాలయములోవున్నది. ఆసక్తి గల వారు ఆఫీసు పనివేళలలో ఎవరయిన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలము : మద్దూర్
గ్రామము : ఎర్ర గొల్లతాండ H/o రేనెవాట్ల

| భూమి వివరణ మాగాణి లేక మెట్ట ఇనాము లేక పోరంబోకు సర్వే నం. | పట్టాదారు పేరు | అనుభవదారు పేరు | సేకరించిన నిస్తీర్ణము |
|---|---|---|---|
| బుష్కి పట్టా న. నెం. 224 | 1) శ్రీ చంద్రయ్య s/o పాయన్న (పట్టాదారు)<br>2) శ్రీ బీమన్న s/o పాయన్న (కాస్తుకారు) | | 1-60సెంట్లు |

సం. సి.ఆర్. బిస్వాల్ ఐ.ఎ.ఎస్.
జిల్లా కలెక్టరు, మహబూబ్‌నగర్

తెలుగు సమాచారం Ro. No. 17.88/MNR/Adl/C1/87

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## భూసేకరణ ప్రకటన

ఆర్. సి. నెం. యల్. ఎ. 3/1783/87 తేది : 14-2-1988

భూసేకరణ చట్టము సెక్షను 6 క్రింద మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు ఈ విధముగా తెలియజేయుచున్నారు. దిగువ కనబరచిన (2-45) సెంట్లు (కొద్ది తేడాలతో) గల భూమిని నారాయణ్‌పేట్ మండలము పిరాన్‌పల్లి గ్రామములో హరిజనులు/వెనుకబడిన వారికి/గిరిజనులకు మరియు ఇతరులకు వారి కొరకు అదే చట్టము సెక్షను 3, 7ం క్రింద మండలాధికారిని నియమించడమైనది. వారు సదరు చట్టముక్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అదే చట్టము సెక్షను 17లోని ఉపసెక్షను (1) మరియు (2)ం క్రింద సదరు భూమిసేకరణకు అధికారము చేపట్టవలసినదిగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినారు. మరియు అదే చట్టములోని 9(1) సెక్షను ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15రోజుల తర్వాత సదరు భూమిని స్వాధీనము పరచుకోవలసినదిగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరుగారు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లానును నారాయణ్‌పేట్ మండలాధికారి వారి కార్యాలయములో యున్నది. ఆఫీసు పనివేళలలో ఎవరయిన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలం : నారాయణ్‌పేట్
గ్రామం : పిరాన్‌పల్లి

| భూమి వివరణ మాగాణి లేక మెట్ట ఇనాము లేక పోరంబోకు సర్వే నెం. | పట్టాదారు పేరు | భుక్తదారుని పేరు | సేకరించిన విస్తీర్ణము |
|---|---|---|---|
| తరి పట్టా సర్వే నెం. 161 | శ్రీ శ్రీనివాసరావు మరియు శ్రీ వెంకటరావు | | 1-65 సె. |
| తరి పట్టా సర్వే నెం. 162 | s/o దుక్కాంగదరావు (పట్టెదారు మరియు అనుభవయోగ్యులు) | | 1-40 సె. |
| | | మొత్తం | 2-45 సె. |

సం) సి.ఆర్. బిస్వాల్ ఐ.ఎ.ఎస్,
జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్

తెలుగు సమాచారం : Ro. No. 17-88/MNR/Adl/C2/87


బాలం "బాలరంజని" తప్పక చదవండి
మాసపత్రిక

స్థాపితం: 1957
# రవి కళాశాల
బ్రాడీపేట • గుంటూరు-522002.
రాష్ట్రంలో ఎంట్రెన్స్ కోచింగ్ ప్రారంభించిన మొదటి సంస్థ
ఫలితాలకు మేటి విద్యాలయం
వేలాదిమంది చేరి, పరీక్షించి విజయం సాధించారు.
ఎంట్రెన్స్ పరీక్షలకు గుర్తుంచుకోండి.
ఒక కార్డు వ్రాయండి.
మా ప్రాస్పెక్టస్ చదవండి
సరిఅయిన నిర్ణయం తీసుకోండి
ఇంటర్ పరీక్షలు అయిన వెంటనే క్లాసులు ప్రారంభం
డైరెక్టర్: C.V.N. ధన్


## STAFF SELECTION COMMISSION

**Advt. No. 1/88. Applications are invited for the following posts to reach the Regional Director (SR), Staff Selection Commission, 2nd Floor, Tamil Nadu, Text Book Society Building, College Road, Madras-600 006, by 28.3.1988.**

**(SR-1) One Asstt. Central Intelligence Officer Gr. I:** Bureau of Police Research & Development New Delhi. Resvd for SC. PS: Rs. 1640-2900. Age: 20-25 yrs. EQ: M.Sc. Chemistry or Physics. DQ: Knowledge of Photography process making and lithography. IP Hyderabad with AISL. **Job Requirement:** To assist Sr. Officers in the examination of documents.

**(SR-2) One Stenographer Gr. I:** Central Govt. Health Scheme; PS: Rs. 1400-2300. Age: 18-25 yrs. EQ: (i) Deg. (ii) 120 WPM speed in Shorthand and 40 WPM speed in Typewriting (English). IP Madras. (Profi-test in shorthand).

**(SR-3) One Librarian:** Regional Vocational Training Institute for Women: Resvd for ST. PS: Rs. 1400-2300. Age: 18-25 yrs. EQ: (i) Deg. (ii) Dip. in Lib. Sc. DQ: 2 yrs. exp. in a Lib. of standing. IP Bangalore with AISL. (Profi-test in Lib. Sc.) **Job Requirement:** Maintenance of Library books & Magazines etc.

**(SR-4) One Stenographer Gr. II:** *Geological Survey of India. Resvd. for ST.* PS: Rs. 1400-2300. Age: 18-25 yrs. EQ: (i) Matric or eqv. (ii) Shorthand speed in Eng. 80 w.p.m. and Typewriting speed 40 w.p.m. (English). IP Hyderabad with AISL (Profi-test in Shorthand).

**Abbreviations Used:** EQ: Essential Qualification; DQ: Desirable Qualifications; SC: Scheduled Caste; ST: Scheduled Tribes; EXS: Ex-Servicemen. PH: Physically Handicapped; PPS: Pre-revised Pay Scale; PS: Present Pay Scale; IPO: Indian Postal Orders; BD: Bank Draft; CRFS: Central Recruitment Fee Stamps; IP: Initial Posting; Deg: Degree; Dip: Diploma; Agri: Agriculture; Lib: Library or Librarianship; Sc; Science; Eqv: Equivalent; Profi test: Proficiency Test; AISL: All India Service Liability; Recog: Recognised; Univ: University; Inst: Institution; Eco: Economics; Stats: Statistics; Maths: Mathematics; Exp: Experience; Exam: Examination; Subts: Subjects; Hr: Higher; Eng: English; Chem: Chemistry; DDK: Doordarshan Kendra.

**Fee payable:** Rs. 08/- (Rupees eight only). No fee for Scheduled Caste/Scheduled Tribe/Physically Handicapped and Ex-Servicemen. Fee concession is not admissible to 'sons and daughters' of Ex-Servicemen or to persons belonging to 'Backward Classes' Remission of fee may be allowed to those displaced persons from erstwhile East Pakistan (now Bangladesh) and repatriates from Sri Lanka/Burma/Vietnam who are not in a position to pay it.

**NOTE:** ***Mode of payment of examination fee has been indicated in para 6 of Important Instructions.***

**Preliminary Selection:** Mere fulfilling of minimum prescribed qualifications etc. will not entitle candidates to be called for interview. Commission may make a preliminary selection of candidates on the basis of their educational qualifications academic records, percentage of marks, etc. and the candidate thus selected will be required to under go an interview (alongwith profi-test wherever specified). Commission may hold a screening test of candidates applying for any of the posts. Only those candidates qualifying in the screenig test, if held, at a standard to be fixed by the Commission at their discretion will be called for interview.

**How to Apply:** Applications may be submitted in the form published in Employment News/Rozgar Samachar dated 27.2.1988. The application may be typed out in double space or written in hand neatly, but format should be the same as published.

**Documents to be Attached with the Application: (i)** IPOs or Bank Drafts or Recruitment fee stamps affixed and clearly cancelled on the application form. **(ii)** Two identical copies of recent passport size photograph. **(iii)** One self address post card duly affixed with an additional 25 paise stamp. **(iv)** Two self addressed unstamped envelopes of 10 cm × 22 cm size. **(v)** Two slips indicating name and postal address. **(vi)** Documents in favour of claim of SC/ST/PH/EXS/Disabled persons etc. **(vii)** Attested copies of Academic qualifications certificates from Matric/Hr. Sec. onward. **(viii)** Document in support of claim of age relaxation (categories not covered in item (vi) above. **(ix)** Attested copies of Experience certificates.

**Note:** ***(1)*** *If the above documents are not submitted alongwith application, Application will be summarily rejected and no request for revival will be considered.* ***(2)*** *Incomplete or unsigned applications will be rejected summarily.*

### IMPORTANT INSTRUCTIONS

- Usually the posts will be filled on the basis of an interview. However, where it is proposed to hold a profi-test also alongwith interview the abbreviation profi-test has been indicated against such posts.
- Certificates in support of qualifications must have been obtained from recog. Univ./Inst.
- **Closing date for the receipt of applications is 28.3.1988** (11.4.1988 in the case of candidates residing in Assam, Meghalaya, Arunachal Pradesh, Mizoram, Manipur, Nagaland, Tripura, Sikkim, Ladhakh Divi. of J&K State, Lahaul and spiti Distt. and Pangi Sub-div. of Chamba Distt. of Himachal Pradesh, Andaman & Nicobar Islands Lakshadweep and for candidates residing abroad).
- **Age limits as on 28.3.1988.** Upper age limit relaxable by 5 yrs. for SCs/STs, 10 yrs. for PH persons and also for other specified categories as per orders in force. No age relaxation is admissible to 'sons & daughters of Ex-Servicemen' and to persons belonging to 'Backward Classes'. Upper age limit also relaxable upto six years for those who have ordinarily resided in the State of Assam from 1.1.1980 to 15.8.1985.
- Candidates are advised to pay the examination fee in the shape of CRFS for which they are not to pay any commission. These stamps are available at the counters of Head Post Offices and selected sub-post offices of the country in the denominations of Rs. 2/- & Rs. 8/-. These Recruitment Stamps may be pasted at the top right hand corner of the application form in the space earmarked for the purpose. The Recruitment Stamps must be got cancelled from the counter clerk of the P.O. with the date stamp of his office in such a manner that the impression of the cancellation stamp partially over-flows on the Application Form itself, taking care at the same time that the impression is clear and distinct to facilitate the identification of data and the Post Office of issue at any subsequent stage. After getting the *"Recruitment Fee Stamps"* cancelled from the Post Office, the candidate may submit their applications to the concerned Regional Office of the Commission in the usual manner, after completing other formalities.
- If the CRFS are not available, the candidates can submit their examination fee **through IPOs, payable to "Staff Selection Commission" at Anna Salai Post Office, Madras.** Candidates should write their names and address on back side of the IPOs. **OR** Through Bank Drafts, payable to "Staff Selection Commission" drawn on any of the local head office of any of the Nationalised Bank/State Bank of India/Reserve Bank of India.

**Note:** *IPOs/BDs should not have been purchased prior to the date of publication of this advertisement. Fee once paid will not be refunded under any circumstances.*

- More vacancies in eqv/comparable posts may also be filled through this advt. **Further, vacancies mentioned above are subject to alteration.**
- SC/ST candidates called for interview will be paid TA as per government orders.
- Canvassing in any form will disqualify the candidates.
- The job requirements of the post are indicated below each category to facilitate the candidates to understand the main functions to be performed after appointment on the post.
- **Submission of certificate(s) in support of Essential Qualifications: (i)** For posts where fluency/knowledge of a particular language/dialect of the State/Region is prescribed as an essential qualification, candidates must furnish alongwith their applications a certificate showing that he has passed the particular language at the Matriculation or eqv. or Hr. level. **(ii)** For posts where an experience in a particular filed/discipline for a specified period has been indicated as an essential qualification, in such cases the candidates should submit a certificate in support of their claim of experience in that field/discipline. **(iii)** For posts, where the record of literary, dramatic or debating or other cultural or social activities is prescribed as an essential qualification, the candidates should submit a statement giving brief details of such activities attained during his school/college career or afterwards.

**NOTE:** *If the above documents/certificates are* ***not*** *furnished by the candidates alongwith their applications their candidature is likely to be rejected summarily.*

davp87/593

# క్షమాభిక్షకు జయవర్ధనే పరతు

కొలంబో, ఫిబ్రవరి 26 : హింసాకాండను విడనాడి, భారత్-శ్రీలంక ఒప్పందాన్ని ఆమోదిస్తే తమిళ తీవ్రవాదులకు క్షమాభిక్ష యివ్వడానికి శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె.ఆర్. జయవర్ధనే తమ సంసిద్ధతను తెలియజేశారు.

సింహళీయులు, తమిళులు,ముస్లింలు ఎవరయినాసరే, ఎక్కడ ఉన్నాసరే హింసాకాండను విడనాడి, ఆయుధాలు అప్పగిస్తే, ఒప్పందాన్ని ఆమోదిస్తే వారికి క్షమాభిక్షను మంజూరు చేస్తానని శ్రీ జయవర్ధనే చెప్పారు. పార్లమెంటు సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

మన దేశీయులపై శ్రీలంకదళాలను, భారత్ శాంతిపరిరక్షణబృందాన్ని ప్రయోగించడతరవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. వారు హింసామార్గాన్ని అనుసరించారన్నారు.

తమిళ ఈలంకు చెందిన లిబరేషన్ టైగర్లకు క్షమాభిక్షను శ్రీ జయవర్ధనే తమిళ ఈలం పుడాలను నిరాయుధులుచేయడంలో కృతకృత్యులయితే వారు క్షమాభిక్షకు అర్హులు కాగలరన్నారు. త్వరలోనే శాంతి పరిరక్షకదళం ఈ లక్ష్యాన్ని సాధించగలదన్న ఆశాభావాన్ని శ్రీ జయవర్ధనే వ్యక్తపరచారు.

రాష్ట్ర మండలి ఎన్నికలు త్వరలో జరుపవలసివున్న అశాభావాన్ని కూడా ఆయన వ్యక్తపరచారు.

## సంగ్మా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

షిల్లాంగ్, ఫిబ్రవరి 26 : మేఘాలయలో 20 రోజుల క్రితం ఏర్పడిన పి. ఎ. సంగ్మా మంత్రి వర్గంపై నేడు శాసన సభలో ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించింది. ఈ తీర్మానాన్ని సభాపతి శ్రీ పి.జి. మార్ బనియాంగ్ స్వీకరించారు.

ఈ అవిశ్వాస తీర్మానంపై వచ్చే సోమవారంనాడు చర్చ జరుగుతుంది.

దీన్ని ప్రాంతీయ ప్రజాస్వామ్య సంఘటన శాసనసభలో ప్రతిపాదించింది. లోగడ ఉపసంహరించారు.

భారత్ శాంతి పరిరక్షక దళాలు

## బహిరంగ వేలము

కాలపరిమితిగడిచినా, విడిపించనివడ్డులు

1) ఇసకాల రాజారావు,పాన్‌బ్రోకరు 6/205 రామానుజకూటం పిపి, కందుకూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 17-1-84 నుండి 9-9-86 తేదీవరకు గల వడ్డులోగల వడ్డులు విడిపించని వడ్డులు 5-3-88 ఉదయం గం. 10ం నుండి 6/205 రామానుజ కూటంపిపి, కందుకూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

2) కొత్త విద్యుద్యుత్ అండ్ కంపెనీ పాన్‌బ్రోకర్సు, 11/106-సి. బ్యాంక్ రోడ్డు, కందుకూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 12-5-84 నుండి 27-3-86 తేదీ వరకు గల వడ్డులో విడిపించని వడ్డులు 5-3-88 మధ్యాహ్నం గం. 2 ల నుండి 11/106-సి బ్యాంక్ రోడ్డు, కందుకూర్లోబహిరంగవేలంజరుపబడును

3) జి. బాబూలాల్‌జైన్ పాన్‌బ్రోకర్సు, పి.బి.యల్. నెం. 10. 3/844 నగరిపేటి, శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 3-7-86 నుండి 31-12-86 తేదీ వరకు గల వడ్డులో విడిపించని వడ్డులు 25-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 3/844 నగరిపేటి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4) శ్రీమతి చందలికుమారి, పాన్‌బ్రోకరు, పి.బి.యల్. నెం. 25 టు (25),3/844 నగరిపేటి, శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 2.9-86 నుండి 31-1-87 తేదీవరకు గల వడ్డులో విడిపించనివి 26-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 3/844 నగరిపేటి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

5) జి. ప్రకాశ్‌చంద్ జైన్, పాన్‌బ్రోకర్సు, పి. బి. యల్. నెం. 26. 5/659. యం.జి. పేటి. శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 8-11-85 నుండి 30-6.86 తేదీవరకు గల విడిపించని వడ్డులు 27-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 5/659. యం.జి. పేటి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

6) టి. కస్తయిలాల్ జైన్ పాన్‌బ్రోకర్సు, పి. బి. యల్. నెం. 108, 1/43 పోస్టాఫీసు పేటి. రేణిగుంటవారి తాలూకు 3-9-86నుండి 31-12-86 తేదీవరకు గల వడ్డులో విడిపించని 29-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 1/43పోస్టాఫీసురోడ్ రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

7) పి. యల్. మహేంద్రకుమార్, పాన్‌బ్రోకర్సు, పి.బి.యల్. నెం. 80 224, పెద్దకాపు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని2-6-86నుండి31-12-86 తేదీవరకు గల వడ్డులో విడిపించని 30-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 224 పెద్దకాపువీధి, తిరుపతిలో బహిరంగవేలము జరుపబడును.

8) జి. దోకర్‌రామచెట్టి పాన్‌బ్రోకర్సు 13-1-22/ఎ. పెద్దకాపు వీధి, తిరుపతి. పి.బి.యల్ నెం. 173 వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 29-12.86 నుండి 27-2-87 తేదీవరకు గల వడ్డులో విడిపించని 30-3-88తేది మధ్యాహ్నం గం. 2 ల నుండి 13-1-22/ఎ పెద్దకాపు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

9) కె.కృష్ణమూర్తి. పాన్‌బ్రోకర్సు పి.బి.యల్. నెం.1/81 టు. 2/297 యల్.బి.యస్. రోడ్డు, పీలేరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని6-3-88నుండి13-10-86 తేదీవరకు గల విడిపించని వడ్డులు 31-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 2/297 యల్.బి.యస్. రోడ్డు, పీలేరులోబహిరంగంగా వేలంజరుపబడును

10) షాకస్తూర్‌చంద్‌అశోక్‌కుమార్ పాన్‌బ్రోకర్సు. 3 వ లైను. బ్రాడీపేట గుంటూరు వారితాలూకుకాలపరిమితిగడిచినప్పటికి విడిపించని 13-8-85 నుండి 4-2-86 తేదీవరకు గల వడ్డులో విడిపించని వడ్డులు 2-4-86 తేదీ ఉదయం గం. 10 ల నుండి 3వ లైను బ్రాడీపేటలోపైఅడ్రసుగలవారిఇంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణారావు
ప్రభుత్వము నియమించిన శ్రేణిమదారు,
11/268 సంగడేట, నెల్లూరు.

## పంచాయతీ ఎన్నికలు
## ఆయుధాల లైసెన్సులు సస్పెన్షన్

అనంతపురం, ఫిబ్రవరి 26 :

అనంతపురం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగబోతున్న దృష్ట్యా ప్రజలకు శాంతి భద్రతలు కల్పించే నిమిత్తం జిల్లాలో వున్న మారణాయుధాల లైసెన్సు లన్నింటిని కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు శ్రీ సి. ఛాస్కర్ మార్చి 30 వరకు సస్పెండ్ చేశారు. ఆయుధాలను తమకు సమీపంలోని పోలీసు స్టేషన్‌లో తప్పనిసరిగా డిపాజిట్ చేయవలసిందిగా లైసెన్సు కలిగినవారు వారందరిని కలెక్టరు ఆదేశించారు. ఈ ఆదేశాలను పాటించనివారు శిక్షకు గురికాగలరని కూడా ఆయన చెప్పారు.

## పబ్లికేషన్ డివిజన్
## పుస్తక ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : పబ్లిక్ గార్డెన్స్ ఆర్కియాలజీ మ్యూజియంలోసేల్స్ విక్షన్‌లో మార్చి 1-8వరకుకేంద్రప్రభుత్వసమాచారశాఖ పబ్లికేషన్స్ డివిజన్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన జరుగుతుంది.మార్చి1వతేదీ సాయంత్రం 4.15కి లోకాయుక్త ఆర్వంధ్ర రావు ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్రసమాచారశాఖ మంత్రి శ్రీ డి. వీరభద్రరావు ముఖ్య అతిథిగా వస్తారు. ఆంధ్రప్రదేశ్ పబ్లికేషన్స్ డివిజన్ శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. ప్రదర్శనలోపుస్తకాల విక్రయం కూడా ఉంటుంది.

## త్వరలో వేజ్‌బోర్డు తుది సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : జర్నలిస్టుల వేజ్‌బోర్డుకు సంబంధించిన తుది సిఫార్సులను రాబట్టటంలో యింకా ఏ మాత్రం జాప్యాన్ని కార్మిక మంత్రిత్వశాఖ అనుమతించదని తమకు తలకు తున్న భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ప్రతినిధి వర్గానికి కార్మిక మంత్రి శ్రీ జగదీష్‌టైట్లర్ హామీ యిచ్చారని సమాఖ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

సమాఖ్య అధ్యక్షుడు నాయకత్వంలోని ప్రతినిధి వర్గం బుధవారం నాడిక్కడ మంత్రిని కలుసుకుని త్వరలోనే వేతన సవరణ జరగాలని విజ్ఞప్తిచేయగా మంత్రి పై విధమైన హామీ యిచ్చినట్లు ఆ ప్రకటన వివరించింది.

జర్నలిస్టులకు జాతీయ పింఛను పథకాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదనను తమ మంత్రిత్వశాఖ అధ్యయనం చేస్తుందని మంత్రి చేర్కొన్నారు. జర్నలిస్టుల చట్టానికి సమగ్రమైన సవరణలు చేయాలన్న సూచనను కూడా మంత్రిత్వశాఖ అధ్యయనం చేస్తుంది.

వార్తాపత్రికల పరిశ్రమకు వలసదిందిన సమస్యలను పరిష్కరించేందుకు త్వరలోనే దాతీయ వైజ్ఞానిక సదస్సు ఏర్పాటుచేయాలన్న సమాఖ్య డిమాండును సంతృప్తి ఆమోదించారు.

## సంగ్మా ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజల పిర్యాదులను స్వీకరించే డైరెక్టరేట్ ఏప్రిల్ 1వ తేదీ నుండి పనిచేయటం ప్రారంభిస్తుందని పిర్యాదులకు సహాయమంత్రి శ్రీ పి. చిదంబరం గురువారం ప్రశ్నోత్తర సమయంలో రాజ్యసభకు తెలిపారు.

ప్రారంభంలో ఈ డైరెక్టరేట్ రైల్వే మంత్రిత్వశాఖ, టెలికమ్యూనికేషన్లు ఆర్థిక వ్యవహారాలశాఖ బ్యాంకింగ్ విభాగాలపై పిర్యాదులను స్వీకరిస్తుందని మంత్రి తెలిపారు. కొంతఅనుభవం సంపాదించిన పిదప ఇతర మంత్రిత్వశాఖలను ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్న సంస్థలను కూడా ఈ డైరెక్టరేట్ పరిధిలో చేర్చుతారు.

## షఫీ కొలధర్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ చౌదరి మహమ్మద్ షఫీ (70) దీర్ఘకాల అస్వస్థత అనంతరం గురువారం మృతి చెందారు.

## ఏప్రిల్ 1నుండి పిర్యాదుల డైరెక్టరేట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజల పిర్యాదులను స్వీకరించే డైరెక్టరేట్ ఏప్రిల్ 1వ తేదీ నుండి పనిచేయటం ప్రారంభిస్తుందని పిర్యాదులకు సహాయమంత్రి శ్రీ పి. చిదంబరం గురువారం ప్రశ్నోత్తర సమయంలో రాజ్యసభకు తెలిపారు.

ప్రారంభంలో ఈ డైరెక్టరేట్ రైల్వే మంత్రిత్వశాఖ, టెలికమ్యూనికేషన్లు ఆర్థిక వ్యవహారాలశాఖ బ్యాంకింగ్ విభాగాలపై పిర్యాదులను స్వీకరిస్తుందని మంత్రి తెలిపారు. కొంతఅనుభవం సంపాదించిన పిదప ఇతర మంత్రిత్వశాఖలను, ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్న సంస్థలను కూడా ఈ డైరెక్టరేట్ పరిధిలో చేర్చుతారు.

## సంగ్మా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

షిల్లాంగ్, ఫిబ్రవరి 26 : మేఘాలయలో 20 రోజుల క్రితం ఏర్పడిన పి. ఎ. సంగ్మా మంత్రి వర్గంపై నేడు శాసన సభలో ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించింది. ఈ తీర్మానాన్ని సభాపతి శ్రీ పి.జి. మార్ బనియాంగ్ స్వీకరించారు.

ఈ అవిశ్వాస తీర్మానంపై వచ్చే సోమవారంనాడు చర్చ జరుగుతుంది.

దీన్ని ప్రాంతీయ ప్రజాస్వామ్య సంఘటన శాసనసభలో ప్రతిపాదించింది. లోగడ ఉపసంహరించారు.

భారత్ శాంతి పరిరక్షక దళాలు

## బహిరంగ వేలము

కాలపరిమితిగడిచినా, విడిపించనివడ్డులు

1) ఇసకాల రాజారావు,పాన్‌బ్రోకరు 6/205 రామానుజకూటం పిపి, కందుకూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 17-1-84 నుండి 9-9-86 తేదీవరకు గల వడ్డులోగల వడ్డులు విడిపించని వడ్డులు 5-3-88 ఉదయం గం. 10ం నుండి 6/205 రామానుజ కూటంపిపి, కందుకూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

2) కొత్త విద్యుద్యుత్ అండ్ కంపెనీ పాన్‌బ్రోకర్సు, 11/106-సి. బ్యాంక్ రోడ్డు, కందుకూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 12-5-84 నుండి 27-3-86 తేదీ వరకు గల వడ్డులో విడిపించని వడ్డులు 5-3-88 మధ్యాహ్నం గం. 2 ల నుండి 11/106-సి బ్యాంక్ రోడ్డు, కందుకూర్లోబహిరంగవేలంజరుపబడును

3) జి. బాబూలాల్‌జైన్ పాన్‌బ్రోకర్సు, పి.బి.యల్. నెం. 10. 3/844 నగరిపేటి, శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 3-7-86 నుండి 31-12-86 తేదీ వరకు గల వడ్డులో విడిపించని వడ్డులు 25-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 3/844 నగరిపేటి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4) శ్రీమతి చందలికుమారి, పాన్‌బ్రోకరు, పి.బి.యల్. నెం. 25 టు (25),3/844 నగరిపేటి, శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 2.9-86 నుండి 31-1-87 తేదీవరకు గల వడ్డులో విడిపించనివి 26-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 3/844 నగరిపేటి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

5) జి. ప్రకాశ్‌చంద్ జైన్, పాన్‌బ్రోకర్సు, పి. బి. యల్. నెం. 26. 5/659. యం.జి. పేటి. శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 8-11-85 నుండి 30-6.86 తేదీవరకు గల విడిపించని వడ్డులు 27-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి 5/659. యం.జి. పేటి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

6) టి. కస్తయిలాల్ జైన్ పాన్‌బ్రోకర్సు, పి. బి. యల్. నెం. 108, 1/43 పోస్టాఫీసు పేటి. రేణిగుంటవారి తాలూకు 3-9-86నుండి 31-12-86 తేదీవరకు గల వడ్డులో విడిపించని 29-3-88 తేదీ వుదయం గం. 10 ల నుండి1/43పోస్టాఫీసురోడ్ రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

7) పి. యల్. మహేంద్రకుమార్, పాన్‌బ్రోకర్సు, పి.బి.యల్. నెం. 80 224, పెద్దకాపు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని2-6-86నుండి31-12-86 

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవచనముల కిల్లన్

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

## రాష్ట్రపతి సూచనలు

—*—

పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రపతి శ్రీ రామస్వామి వెంకట్రామన్ ఉగ్రవాదంపట్ల తీవ్రమైన నిరసన తెలుపుతూ సమస్యల పరిష్కారాలకు శాంతి, అహింస, సామరస్యం, సదవగాహన మాత్రమే ప్రాతిపదికలు కావాలని కృతనిశ్చయంతో వెల్లడించడం ఎవరికయినా సంతోషాన్ని కలిగిస్తుంది. జాతీయ ఏకతాభావానికి, సమైక్య విధానానికి భంగం కలిగించే విచ్ఛిన్నకర శక్తులపట్ల-ముఖ్యంగా వేర్పాటువాదుల పట్ల- కఠినమైన చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం ఎంత మాత్రమూ రాజీపడదని శ్రీ వెంకట్రామన్ స్పష్టం చేయడం జనసామాన్యానికి కొంతయినా మనోధైర్యాన్ని కలిగించగలదు.

ఉగ్రవాదులకు పొరుగున ఉన్న పాకిస్థాన్ తోడుపడడం పట్ల రాష్ట్రపతి విచారం వ్యక్తం చేస్తూ భారతదేశంతో మైత్రి పెంచుకునే ఉద్దేశ్యం ఉన్నవారు పాటించవలసిన విధానం అది కాదని అధిక్షేపిస్తూ వివేకంతో మెలగవలసిందిగా పాకిస్థాన్‌ని మర్యాద పూర్వకంగా కోరడం గమనించదగ్గ విషయం. పాకిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న అమెరికా విధానం పట్లకూడా రాష్ట్రపతి ఆందోళనను వ్యక్తం చేస్తూ అమెరికా ప్రభుత్వానికి యథార్థాలు తెలియజేయడం జరుగుతుందని ప్రకటించడం వేర్పాటువాద శక్తులకు కొంతయినా హెచ్చరికగా ఉండగలదు.

దేశప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి మరింత ఆర్థిక ప్రగతిని సాధించవలసిన అవసరం ఉందని శ్రీ వెంకట్రామన్ అభిప్రాయపడుతూ భారత ప్రభుత్వం ఈ విషయంలో మరింత ముందుకు సాగగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు. ఈ మాటలు ఆక్షేపించడానికి వీలులేనివే కాని పన్నులభారాలు ఆర్థిక ప్రగతిని సూచించవు సరికదా సామాన్యుడి బతుకును మరింత దుర్భరం చేస్తాయి.

రాష్ట్రపతి ప్రసంగంలో వెల్లడించిన అంశాలు ఎన్ని ఆచరణలోకి అనుమతించబడుతాయో వేచి చూడవలసిందే. ఇలాంటి ప్రసంగాలను సంవత్సరాల తరబడిగా వినడమే కాని వేర్పాటువాద శక్తులను ఎదుర్కొనడంలో ఎంత వరకూ కృతకృత్యుల మయ్యామన్న విషయాన్ని తలుచుకుంటే ఎవరి నయినా బాధిస్తుంది. ఏ ప్రభుత్వమైనా అది "పనిచేసే ప్రభుత్వమైతేనే" ప్రజానీకానికి మేలు చేయగలుగుతుందని రాజకీయ నిపుణులు అనే మాటలను ఎవరైనా గుర్తు పెట్టుకోక తప్పదు.

## ఛార్జీల భారం

—*—

రైల్వే ఛార్జీలను, తంతి, తపాలా రేట్లను పెంచుతూ కేంద్రంచేసిన ప్రకటన జనసామాన్యం గుండెలు బాదుకొనేలా చేసింది. రు. 622కోట్ల మేరకు ఆదాయం వచ్చేలా రైల్వే ప్రయాణ ఛార్జీలను, సరకుల రవాణారేట్లను పెంచుతున్నట్లు రైల్వే బడ్జెట్ సమర్పిస్తూ మంత్రి శ్రీ మాధవరావు సింధియా వెల్లడించారు. ప్రయాణఛార్జీల రేట్లు దూరాన్ని బట్టి 11 శాతం, సరకుల రవాణా రేట్లు 6శాతం, పార్సిల్, లగేజీ రేట్లు 10శాతం పెంచాలని తలపెట్టారు. నిరుడు సెప్టెంబర్ నెలలో దుర్భిక్షాన్ని దృష్టిలో పెట్టుకుని మొదటి తరగతి ప్రయాణీకులపై విధించిన 10శాతం సర్‌ఛార్జీ అలాగే వుందన్న విషయం గమనించినపుడు హెచ్చుతరగతి ప్రయాణీకులపై ఎంత భారం పడిందో విదితమౌతుంది. రెండవ తరగతి ప్రయాణీకులపై పడ్డ భారం కూడా ఎక్కువే. అన్నిటికన్నా మించి ప్లాట్‌ఫారమ్ టిక్కెట్టువెల రూపాయిన్నర చేయడం అందరికి ఇబ్బందిని కలిగిస్తుంది. ఒకప్పుడు బస్సు ప్రయాణంకన్నా రైలు ప్రయాణం చవక అని భావించేవారు. ఇపుడు ఆపరిస్థితి మారిపోయింది. జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు పెరిగిపోతూ వుండడంతో ఇలా రేట్లు పెంచడం తప్పదని అన్న వాదం కొట్టిపారవేయలేము కాని, సదుపాయాలు, కొత్తగా అమలుజరుపుతున్న పథకాలు అంతంతమాత్రంగా వుంటున్న తీరును పరిశీలించినపుడు మాత్రం పరిస్థితిబాధాకరంగానేవుంటుంది. ఏనాడో చేపట్టిన రైల్వేల విద్యుద్దీకరణ పథకాలు నిధుల కొరతవల్ల ఇప్పటికీ అరకొరగానే అక్షుబుజరుగుతున్నాయి. కొత్త రైలు మార్గాలనిర్మాణంలోకూడా ప్రగతికానరావడంలేదు. రైల్వేలకు ఆదాయం బాగానే వస్తున్నా, ఈ పథకాలు ఎందుకు అమలు జరపలేకపోతున్నారో సరిశీలన చేసుకోవాలి. దుబారావ్యయం, అధిక నిర్వహణ ఖర్చులు ఇందుకు ఒక కారణంగా చెప్పబడుతోంది. వీటిని తగ్గించుకునే కృషి జరగాలి.

ఇదే విధంగా తంతి, తపాలారేట్ల పెంపుదల కూడా ప్రజలపై అధిక భారాన్నే మోపిందని చెప్పక తప్పదు. టెలిఫోన్ "రెంటల్ ఛార్జీలు" 69 శాతం పెంచారు. లోకల్‌కాల్స్ దగ్గర నుంచి ట్రంక్‌కాల్స్ దాకా అన్నిరకాల టెలిఫోన్ ఛార్జీలు పెంచారు. ముఖ్యంగా మనీఆర్డరు, రిజిస్ట్రేషన్‌ఫీజు, ఇన్‌లాండ్ లెటర్ వెల పెంచడం సామాన్యుడికి భారమయినచర్యే. ధరలపై ఈ రేట్లపెంపు ప్రభావం కొద్దిగానే వుంటుందని అధికార వర్గాలవారు సమర్థించుకొనడం సహజమే. కాని ఇది వాస్తవానికి దగ్గరగా లేదని ఎందరికో అనిపించవచ్చు. ప్రజోపయోగ సర్వీసులుగా పేర్కొనబడే వాటిపై అధికభారాన్ని వేయడం జనసామాన్యం హర్షించలేరు. ఈ మధ్యనే బొగ్గు, ఉక్కు, పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచారు. ఇప్పుడు రైల్వే ఛార్జీలు, తంతి, తపాలారేట్లు పెరిగాయి. ఇక నాలుగు రోజుల్లో రానున్న సాధారణ బడ్జెట్‌లో ఇంకా ఎన్ని వడ్డింపులు, పన్నుపోట్లు వుంటాయో వేచిచూడాలి.

## నిత్యభారతం

ఉగ్రవాదం ఉండుండి
ఉప్పొంగుతూనే ఉంది
ఉన్మాదం ఉరికురికి
ఉరవడిస్తూనే ఉంది !

ఉపద్రవం ఆపాలి
ఉపశమనాన్ని అందించాలి
ఉడుకురక్తం ఆలోచించాలి
ఉపదేశాన్ని ఆలకించాలి !

హింసను అణవాలి
హితాన్ని చేకూర్చాలి
అని అంటున్నారు సిద్ధార్థుడు
అంటూనే ఉంటారు శంకరుడు !

-శ్రీరమేశ్




## నెగ్గుకొని రాగలరా ?

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ నారాయణ్‌దత్ తివారి అంటే శ్రీ రాజీవ్ గాంధీకి పడడం లేదట. ఎలాగైనా సరే ఆయన నిష్క్రమణానికి దారులు వెతకాలని శ్రీ గాంధీ నిశ్చయించుకున్నారట. ఈ విషయంలో శ్రీ గాంధీ శ్రీ అమితాబ్‌బచన్, శ్రీ ధీరూభాయ్ అంబానీల సహాయం కోరుతున్నారట- ఈ అంశాలను ఇటీవల "ప్రోబ్" అనే మాసపత్రిక రాసింది !

ఇందుకు కారణాలు లేకపోలేదట: శ్రీ తివారి జనమోర్చా వర్గాన్ని ఏ మాత్రం విమర్శించడం లేదట. పైగా భవిష్యత్తులో అవసరమైతే ప్రధానిగా బరువు బాధ్యతలను చేపట్టగల ఏకైక వ్యక్తిగా శ్రీ తివారిని ఆయన అనుయాయులేకాక బయటి వారు కూడా గుర్తిస్తున్నారట. ఈ అంశం శ్రీ రాజీవ్‌కి ఏ మాత్రం ఇష్టంలేక పోవడంతో ఆశ్చర్యం ఏమీ లేదుకదా!

అయితే శ్రీ తివారిని ఎలాగ తొలగించడం అన్న విషయం ఇప్పుడు పెద్ద చిక్కుగా ఉందిట. ఆయనను తప్పు పట్టడానికి వీలు కుదరకుండా ఉందిట. ప్రముఖపారిశ్రామికవేత్తలు,మిత్రులూ అయిన శ్రీ సీతారామ్ సింఘానియా, శ్రీ ఆర్.పి. గోయెంకాలకు శ్రీ తివారి ప్రత్యేక రాయితీలను కల్పించారన్న అంశాన్ని వివాదాస్పదం చేసి ఆయనను తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నా [illegible] మరి [illegible]

-వంశీకృష్ణ

నీటిలేనిదే మానవుడు లేనట్లే జగత్ మొత్తానికి. మనభూమిని 70 శాతం నీరు ఆక్రమిస్తుంది. దాని వైశాల్యము సుమారుగా 360 మిలియన్ల చదరపు కిలోమీటర్లు యుండుంది, అంతరిక్షము నుంచి చూసినపుడు మన గ్రహం నీలగోళంలా కాక కేవలము అపరిగోళంలా కన్పిస్తుంది. అయితే నీరు కేవలము భూ ఉపరితలంపైనేకాక భూమి లోపల కూడా యుంది.

భూగర్భంలో మూడువేల కిలోమీటర్ల లోతు వరకు వ్యాపించి సుమారుగా 13 మిలియన్లు ఘన కిలోమీటర్ల నీరు యున్నట్లు అంచనా, వాతావరణంలో కూడా నీరుయుంది. వాతావరణంలో నీరునిల్వ 14వేల ఘనకిలోమీటర్లు. అంటే భూమి మీద నీరు సౌరశక్తి మూలంగా ద్రవరూపము పొందుతోంది. నీరు అవిరి అవడము, వర్షముగా తిరిగి పడము, కొంత భూమిలోనికి ఇంకి పోవడము మిగతాది సరస్సు - అవిరి రూపం పొందడము ఇట్లు నిరంతరము ద్రవరూపము పొందుతూ జలచక్రము జరుగుతోంది. అయితే జలచక్రము ఇంతగా జరుగు దృష్ట్యా నీటికి కరువురాదేమోనని నీటికరువు నీరు సరిపోకపోవడం. నిర్జలము అవిపోవడం.

ఇదివరకు ప్రకృతి చేసినదికాదు. తన అవసరాల నిమిత్తము మానవుడు సంవత్సరం నుంచి 150 ఘన కిలోమీటర్లు, సరస్సులు భూగర్భజలంనుంచి 500ఘన కిలోమీటర్ల నీరు వాడుతూ అంటే 150 ఘన కిలోమీటర్ల నీటిని అపరిశుభ్రపరిచేసి జీవరాశికి పనికి రాకుండా చేస్తున్నాడు. అంటే ప్రకృతిలో కలిగి మానవ మనుగడలో ముడిపెట్టుబడిగా నీటిని ప్రధాన వస్తువుగా వరిగణించి పారిశ్రామికరంగ సరస్సులు పరిశ్రమిగా నిర్వహించడము ఎంతయినా అవసరము.

-డా॥ భరత నరసింహారావు

## ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల ఇబ్బందులు

జి. ఓ. నెం. 143 (30-3-85) ప్రకారము 1-4-78కి ముందు రిటైరయినవారికి కొన్ని రాయితీలు కల్పించబడినవి. 1980 రివైజ్డ్ పెన్షన్ నిబంధనల ప్రకారం పూర్తి డి. ఎ - లెక్కలోకి తీసుకుని పెన్షన్ నిర్ధారణ చేయవలసియున్నది. హైకోర్టు డబ్ల్యు.పి. నెం. 6690/81 లోని తీర్పుప్రకారం పాటించక వివరి 10 నెలలలో పొందిన జీతభత్యముం సగటు మొత్తమును అనుసరించక కడపు భత్యములో కొరతమాత్రమేకలిపి జి.ఓ. 143 క్రింద పెన్షన్‌ను నిర్ధారణ చేసినాడు. ఈ రోటును ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళినా వారు ఎట్టిచర్య తీసుకొనలేదు.

జి.ఓ. 108 ప్రకారము 70సంవత్సరములు నిండగానే కమ్యూటెడ్ పెన్షన్ వాపసు చేయవలసినదిగా పే కమిషనకు సిఫారసు చేసియున్నారు, ఇది 56 వ సం॥ వయస్సునందు కమ్యూట్‌చేసిన వారికి మాత్రమేవర్తించేలా చేశాడు. 169-97 జి.ఓ.ల ప్రకారం 57వఏడవాత కమ్యూట్‌చేసిన వారికి 74 వ సంవత్సరం వయస్సు దాటినతరువాతమాత్రమేఅర్హులుదీనివలన చెల్లించే మొత్తంలో కూడా వ్యత్యాసాలుఏర్పడి మధ్యలో కమ్యూటుచేసిన వారు ఎన్నో కష్టనష్టాలకు గురవుతున్నారు.

కేంద్రప్రభుత్వము రిటైరయిన తరువాతగాని లేక 70 సంవత్సరములు నిండిన తరువాతగాని కమ్యూటెడ్ పెన్షన్ వాపసుచేయుటకు ఉత్తర్వులిచ్చి ఉన్నాడు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏపద్ధతిని అనుసరించక పెన్షనర్లను నష్టములకు గురిచేయుచున్నది.

కేంద్రప్రభుత్వము కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కడపు భత్యమును పెన్షన్‌లో కలిపి కొంత మొత్తము పెంచి పెన్షనులు సవరించుటవలన వారి పెన్షనర్లకు కొంత ఊరటకలిగింది.

ఈ రాష్ట్ర ప్రభుత్వము ఇంతవరకు ఎట్టిచర్య తీసుకోలేదు. కేంద్రము కనీస పెన్షన్ 375/- గా చేసి ఉన్నది.

పై పే కమిషను సిఫారసులుఅమోదించి తగురీతిని కడపు భత్యములు, పెన్షనులు సవరించి పెన్షనర్లను నిర్ధారించవలసి యున్నది. ఈ నిర్ధారణ ఇంకా ఆలస్యం చేయుట సమంజసము కాదు.

-జి. వి. సుబ్బరయ్య

## లేఖలు

### ఆందోళనకు దిగాలి

అయ్యా,

చేనేత పరిశ్రమకు అవసరమైన నూలు, రంగులు రసాయనం ధరలు గత చరిత్రలో ఎన్నడు లేనిపుడు పెరిగి వంతగా పెరగలేదు. అది గత పం॥ రం. నుండి క్రమేణా పెరుగుతూ, నేడు ఆకాశంనంటింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఊరకున్న వేళవచ్చి వీటిని అరికట్టుటగాని, చేనేత పరిశ్రమకు సహాయపడుటగాని యింతవరకు చేయలేదు. వీరు బంధీనులు, అనేగదా ప్రభుత్వం పట్టించుకొనుటలేదు, జవహర్లాల్ నుండి ఇందిరాగాంధీ వరకు గల ప్రధానులు మరియు మన రాష్ట్రంలో గతంలో చేసిన ముఖ్యమంత్రులే నేయ మనిపించారు. ఇలాంటి ప్రమాదకర స్థితి వారి హయాంలో జరగలేదు. యింతవరకువస్తే వాడుదుకొనలేదు. దేశంలో 3 కోట్లమంది రాష్ట్రంలో 40 లక్షల మంది చేనేత పారిశ్రామికులున్నారని శ్రీ రాజీవ్‌కు శ్రీ యస్టీఆర్‌కు గాని తెలియదా? వీరికి పనిలేకపోతే నిరుద్యోగంతో ఆందోళనలు బయలు దేరుతాయని తెలియదా! తెలిసిమిన్నకున్నారా! దేశంలో, రాష్ట్రంలో ఎలాంటి అలజడులు, జరుగుతున్నవో, వాటిని అరికట్టలేక ఎలా సతమతమవుతున్నారో, ఇక చేనేత ఉద్యమాలు కూడా బయలుదేరితే ఏమి చేస్తారు? లోగడ మద్రాసు ప్రభుత్వంలో మద్రాసులో 2 నెలలపైగా యున్నా, గుంటూరు, రేపల్లె, రేనాలలో జరిగిన సత్యాగ్రహంలు, ఏకేటింగులు ప్రభుత్వ పనులు నిర్వహించలేకపోయినవి మరిచిపోయారా? చేనేత కార్మికులు సంగరం పైనుండి ఎంతో ఓర్పుతో, శాంతియుతముగా, ప్రభుత్వమునకు తెలియపరుచుకొంటూ, అర్థిస్తూ వచ్చారు. కాని యిక పనిలేక ధైర్యాదిక్కులతో ఆకలి మంటలతో అగలేరు. సహించలేరు. అందువలన ప్రభుత్వం ఎంత త్వరగా గ్రహించగల్గితే అంతమంచిది. లేనిపక్షాన, చేతులుకాలిన తరువాత ఆకులు పట్టిన చందమవుతుంది.

చేనేత నాయకులు త్వరగా ఉద్యమాలకు కార్యక్రమములు రూపొందించి అయిక్యతలో చేనేత పారిశ్రామికులకు మార్గదర్శకులు కావాలి. అందుకు చేనేత పనివారంతా సిద్ధంగా యుండాలి. గుంటూడిల్లా, ఎల్లప్పుడు పూర్వం నుండి ప్రముఖ చేనేత నాయకులు శ్రీ ప్రగడ కోటయ్యగారి నాయకత్వాన ముందడుగు వేయుచున్నవి. అలాగే ఉయూరు కూడా, వారి అధ్వర్యమున, ప్రారంభించగలదని, దీనికి యానెల 5 న మంగళగిరిలో శ్రీ గోరి వీరాంజనేయులుగారి అధ్యక్షతన జరిగిన చేనేత మహాసభ నాంది కాగలదని ఆశించుచున్నాను.

రామనాథం - జగన్మోహనరావు, మేనేజరు, బట్టిప్రోలు చేనేత సహకార సంఘము, బట్టిప్రోలు.

### మా టిరిని సమస్య

అయ్యా!, మేము తెలియ చేయునది ఏమనగా మాగ్రామము అనగా ఉంగుటుడియాలో నీధిపైట్లు రెండు సంవత్సరాలునుండి వెంగటములేదు.

వె. జి. కృష్ణ, ఉంగుటుడియా, శ్రీకాకుళం-532 220.

## ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

### సర్గ - 78

తస్య పుత్రద్వయం బ్రహ్మన్ !
ద్వాదశాక్షం శ్రీధ్వజ మహాయశ
అహంశ్వేత ఇతిఖ్యాతః
యవీయాన్ సురథోఽతవత్ 4

అతనికి ఇదువుడ ధర్మయు. వారియందు ఇద్దరు కొడుకులు పుట్టారు. వారిలో నేను పెద్దవాడను. నా పేరు శ్వేతుడు. నా తమ్ముడి పేరు సురథుడు.

తతఃపురీ స్వర్యాతే పితా
మహ మధ్య షేదయన్
తత్రాహం కృతదాన్ రాజ్యం
దర్భ్యంద సు సమాహితః 5

కొంతకాలానికి మాతండ్రి దివంగతుడు కాగా పాడులు నన్ను రాజ్యాధిష్ఠిస్తుడ్ని చేశాడు. నేను నియమ పాలనలో ధర్మపద్ధతిని రాజ్యంచేశాను.

ఏవం వర్ష సహస్రాణి
సమతీతాని సువ్రత !
రాజ్యం కారయతో బ్రహ్మన్ !
ప్రజా ధర్మేణ రక్షితః 6

జాగరూకతగా ధర్మపద్ధతిని నేను ప్రజాపాలన చేయడం వెయ్యి సంవత్సరాలు సాగింది.

సోఽహం నిమిత్తే కర్మణ్యస్మిన్
విద్ధాతాయుర్ద్విజోత్తమ !
కాలధర్మం హ్యనిన్యస్య
తతో వన ముపాగమమ్ 7

తరువాత ఒకనాడు కలిగిన శకునం చూసి అర్థం చేసుకున్నాను. ఆయువు దివరిగడియలో ఉందని, కాలధర్మం తప్పదనుకున్నాను. అన్నీ విడిచి అడవికి వెళ్ళిపోయాను. ఇదే ఆ అడవి.

సోఽహం వసమిదం దుర్గం
మృగపక్షి వివర్జితం
తపశ్చప్తం ప్రవిష్టో న్మి
సమీపే సరసశ్చుభే 8

మృగాలూ పక్షులూ లేనిది అడుగుతీసి అడుగు పెట్టరానిది. అలాటి యీ అడవిలో ఈ సరస్సువద్దగల తపస్సు చెయ్యడానికి నిర్ణయించుకున్నాను.

ద్రాతరం సురథం రాజ్యే
అభిషిచ్య మహీపతిం
ఇదం సరస్సమాసాద్య
తపస్తప్తం మయా చిరమ్ 9

నేను వచ్చేటప్పుడు రాజ్యపాలనకి నా తమ్ముణ్ణి సురథుణ్ణి అభిషిక్తుణ్ణి చేసి వచ్చాను. ఈ సరస్తీరాన చిరకాలం తపస్సు చేశాను.

(సశేషం)

## నీయత్ బుజ్జిబాబు ప్రేమాయణం

రాంతిమాలలసువర్ణకన్నన్

[గత సంచిక తరువాయి]

37 క్షణం అమె కన్నుల అతన్ని పరీక్షించగా చూశాడు. వెందనే. తనకు నచ్చినట్టుగా అనిపించింది. గురుడి పెదవులు మెల్లగా విచ్చుకున్నాయి.

"నమస్తే!" అంది తియ్యగా నవ్వుతూ.

కాస్త కంగారుపడ్డాడతను పూర్వానుభవాలు గుర్తొచ్చి.

"మర్చిపోయారా?" అందామె అతని వాలకంచూసి.

"ఛ! ఛ! మర్చిపోవడమా!" గబగబా అన్నాడు మనసులో ఆ అమ్మాయి ఎవరా అని ఆలోచిస్తూ.

"బావున్నారా!" అందామె మళ్ళీ నవ్వుతూ.

"తనదిచూసి ఎవరో అనుకుంటోందేమో!" అన్న అనుమానం తట్టింది బుజ్జిబాబుకి.

"ఏమిటి బుజ్జిబాబుగారూ! పరధ్యానంగా వున్నారేమిటి?" అందామె.

"ఏంలేదు, మీరు బావున్నారా?" తనెవరో తెలిసి పలకరించిందన్న నమ్మకం కుదిరాక అన్నాడు బుజ్జిబాబు.

"ఇలా వున్నాను!" ధారంగా నవ్వింది.

"హేపీగా లేరు!" పరిశీలనగా చూస్తూ అన్నాడతను.

"ఈ దేశంలో పుట్టిన ఆడపిల్లలకి, అందునా నాలాంటి పేదింటి పిల్లకి హేపీ ఎక్కడ్నుంచొస్తుంది బుజ్జిబాబుగారూ?" ఆమె కళ్ళు ద్రావణమేహ అయ్యాయి.

అతను కదిలిపోయాడు.

"సరే! అలా కూచ్చుని మాట్లాడుకుందాం" అన్నాడు.

"సరేండి!"

ఇద్దరూ వెళ్ళి ఒకపార్కుబెంచీలో కూచ్చున్నారు.

"ఇప్పుడు చెప్పండి!... ఏం జరిగింది?" ఆసక్తితంగా అడిగాడు బుజ్జిబాబు.

"ఏమిటి?"

"మీ మనసులోని బాధ!"

"నా బాధ చెప్పకుండే తెలిసేవాడు బుజ్జిబాబుగారూ! కానీ, అనుకోకుండా మిమ్మల్నిక్కడ చూసేసరికి ప్రాణం లేచొచ్చింది. అసలు... మీ ఫ్రెండ్సెలా వున్నారు?... ముగ్గురూ కలిసివస్తే కదండి, ఇవాళ ఒక్కరూ వచ్చారేమిటి?" మాట మారుస్తూ అందామె.

"అయితే ఈమిత్రి మేం ముగ్గురం తెలుసన్నమాట" అనుకున్నాడు బుజ్జిబాబు.

"మీ ఫ్రెండ్స్ బావున్నారా?" అందామె చిన్నగా నవ్వుతూ.

"వాడే వున్నాడు. ఎలాగైనా నా పెళ్ళి చెయ్యాలని తొందరపడుతున్నాడు" దుఃఖముగా నవ్వాడతను.

ఆమెకూడా నవ్వింది.

అయితే ఆ నవ్వులో జీవంలేదు.

[ఇంకా వుంది]

# దూరదర్శనం

లత

## బాసర సరస్వతి

రమేష్ ఆంధ్ర నాట్యం అరని నృత్యం బాసంగిగా అవగాహనతో చెనక పాట ఏడినట్లుంది. అమాత్రం కాదుదాన్ని పుంజారి కణకారుడు. పాడబాగుంది. నాట్యంబాగుంది. రెండూ కలిపితే మాత్రం తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదంలాగున్నది. ఇంతవర కయితే పరవాలేదు కాని

## ఆనందా శంకర్ నృత్యం

లాస్యం అభినయం నా తండ్రాయ అన్నీ అ పిల్ల చేయటం వలన పిచ్చు కల్లా ఎగిరిపోయినాయి. అయినా ప్రేక్షకుల్ని ఈ విధంగా మంపటం ధర్మం కాదు.

మంగళవారం

## శివరాత్రి సందర్భంగా భక్త మార్కండేయ నాటకం

రచన లలితాదేవం. పిల్లల నాటకాలు అలాగే ఉంది. బాలబాలయంగం అంత అన్యాయంగా లేదు. ఎలా అయినా పిల్లలకార్యక్రమాలు అంత బాగుండటం లేదు.

## శాంతిపథం

ఈ క్షిత్రిరస తెలంగాణా యాసలో కొన్ని ప్రయోజనాత్మకమైన నాటికలు వస్తున్నాయి... తాడనూనికి నీలులేదు ఒక ఉపాధ్యాయుడు పైగుండే కూలింకి మంచి చేస్తాడు. విషయం ఇంతేగాని-బాగుంది. నటులు చక్కని తెలంగాణా మాండలికం మాట్లాడుతున్నారు.

బుధవారం : ఏమ్మారిని చూడలాటి నాటిక అయి ఉంటుంది. కరెంటు పోవటం వలన చిదరనాలుగునిముషాలూ మాకాను అనంపటం ఎనౌన్స్మెంట్ టి.వి. వాడు ఎప్పుడూ ఇవ్వడు. రేడియో పినుగుల్లకాదు. వాడు స్వేచ్ఛా జీవులు, టి.వి. అంటే రిక్రియేషన్ వ్యవస్థ అని పేరు పెట్టవచ్చును. కాని చూసిన నాలుగు నిముషాలూ సినిమా రచయిత కథ చెప్పడం బాగుంది. గుహనాథన్ అనే తమిళ రచయిత అలాగే చెప్పేవాడు రచయిత మేకప్పు అదుపుతప్పలాగా ఉంది. రచయితల్లో ఏసీ రచయితల్లో అదుపుతప్పే గడ్డం ఉంది మరి.

## భలే సుబ్బారావు నాటిక

సుబ్బారావు- పెళ్ళి చెడగొడతాడు తన అమాయకపు ప్రవర్తనతో. అందు కోసం అందరూ విమర్శిస్తారు కాని ఆ మనుషుడు పేపర్లో ఆ ఫారెన్ పెళ్ళి కొడుకుని నాలుగు పెళ్ళిళ్ళు చేసుకొన్నందుకు పోలీసులు అరెస్ట్ చేసారని పడుతుంది. అందరూ సుబ్బారావు ఘన కార్యాన్ని పొగుడుతారు, కిందటివారం విన్న ఈ వారం కథ బాగుంది. సుబ్బారావే కాదు నటీనటులు పరవా లేదు, పరమానంద శిష్యుల కథలు... బాగానే ఉన్నట్లున్నాయి.

శుక్రవారం

## స్వయంవర్

వెంటనే కరెంటు పోయింది. జయ కాంతన్ కథల్లో ఒకదాన్ని ఎలక్ట్రిసిటీ వాళ్ళవలన పోగొట్టుకొన్నాం.

శనివారం :

అనురణీవి అనే చెత్త సినిమా చూపించాడు. నాగేశ్వరరావు, జయప్రద లాంటి నటులున్న నాలుగు పాతకథ లతికి కుట్టిన చింకి బొంత ఈ సినిమా, జంధ్యాల ఇలాంటి సినిమాలు కూడా తీస్తున్నాడన్నమాట. అవును అందరూ విశ్వనాథ్‌లుకాడు. అదలా ఉంచి టి.వి. నుంచి మంచి సినిమాలు రావనుకుంటాను.

ఆదివారం

## పురస్కార్

యదార్థ సంఘటనలతో కూర్చిన గర్వింపదగిన నాటికలు తల్లిమెళ్ళో హారంతాలేసిన బొంగల ముగ్గుర్ని పట్టుకోటానికి పోలీసులకి సహకరించిన బహదూరులెడ్డీన్ని ఇందిరాజీ పురస్కారం చేయటంకథ. ఇలాటి పిల్లలు ఈ దేశంలో ఇంకావుద్దాలి. ప్రేమసందర్భల్లో చివరది.

## బడే ఘర్‌కి బేటీ

మరిది తొందరపాటు మనిషి వదిన మీద ఏదోవిసుపడతాడు. కోపం వస్తుంది కోడలుకి భర్తకి చెపుతుంది. అప్పటికి బుద్ధివచ్చినమరిది ఇంట్లోంచి బోతానంటాడు. మళ్ళీకోరగలే భర్తని పంపిస్తుంది వెనక్కి తీసుకురావటానికి చూస్తున్న ఇరుగుపొరుగూ మామగారు అంటాడు అమెపెద్దఇంటిపిల్ల,అలాగేచేస్తుంది. *

# కృష్ణపట్నం రేవుకు మంచి రోజులు ?

ఆంధ్రప్రదేశ్ కోస్తా తూర్పు తీర ప్రాంతములో గుర్తింపులేని ఓడ రేవుగా వున్న కృష్ణపట్నం ఓడరేవుకు ఇప్పుడిప్పుడే మంచి రోజులు వచ్చే సూచనలు కనబడుతున్నాయి. ఈ ఓడ రేవును గూర్చి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు సరిగా పట్టించుకోక పోయినప్పటికి మంగుళూరు కెమికల్ ఫెర్టిలైజర్సు అనే ఒక ప్రయివేటు సంస్థ పుణ్యమా అని కృష్ణపట్నం రేవుకు మంచి రోజులు వచ్చాయి. ఈ మధ్య ప్రతి నెలకొకసారి ఎరువులుతీసికొని ఓడలు ఈ రేవుకి వచ్చాయి. పేలు టన్నుల యూరియాను దిగుమతి చేసుకోవడం జరుగుతుంది. గతంలో ఈ సంస్థకు చెందినఎరువులు రాష్ట్రంలోని రాకినాడ రేవులోదించి అక్కడినుంచి రాష్ట్రం నలుమూలలకు సరఫరాచేయవలంజరిగేది. కాని ఆ రేవులో అనేక ఓడలువుండి రద్దీగాఉండటంతో మరో ఓడరేవును ఎన్నుకోవడానికి ఆ సంస్థ సర్వేచేసింది. ఈ సర్వేలో కృష్ణపట్నం చిన్న ఓడ రేవు అయినా దానిని ఎంపికచేసి కంకర్షాట్ చెందిన సింగ్ బోటా కంపెనీలో సర్వే ప్రారంభించి ఈ రేవులోనికి ఓడలు సుంధంగావస్తాయని సర్వేలో తేలడంతో కృష్టపట్నం ఓడరేవును వ్యాపార కేంద్రంగా పెట్టుకున్నాడు. ఓడలు రావడం మొదలయితే 1961-62 సంలో ఓడలు రావడం ఆగిపోయిన కృష్ణపట్నం ఓడరేవు తిరిగి పెద్ద ఓడ రేవుగా మస్తాలు కానున్నది. సుమారు 24 సంలాల తర్వాత ఈ ఓడరేవుకు ఓడలు రావడం జరుగుతోంది.

కేంద్ర, రాష్ట్ర అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ ఓడరేవు అభివృద్ధికి నోచుకోలేక పోయింది. కృష్ణపట్నం ఓడరేవు సహజసిద్ధమైన ఓడ రేవుగా తయారయ్యే అవకాశం వున్నప్పటికి దానిపట్ల చిన్న చూపు చూడడం వల్లనే ఇంతవరకూ ఈ ఓడరేవు అభివృద్ధికి నోచుకోలేదు. కృష్ణపట్నంవద్దకంట్లేరు నది బంగాళాఖాతంలోకలిసే ప్రదేశంలో ఒక ఇసుక తిన్నె వుంది. ఈ ఇసుకతిన్నెకు ఇవతల కంట్లేరునది లోపల ఎక్కువగవుండడం వల్ల ఇక్కడ సహజసిద్ధమైన ఓడరేవు ఏర్పడడానికి అవకాశముంది. ఇసుక తిన్నె లేక పోతే సముద్రం నుంచి కంట్లేరుకు రాకపోకలునిరాటంకముగా కొనసాగుతాయి. సముద్రంలో పెద్దనౌకలు నిలిచినప్పుడు కంట్లేరు ద్వారా చిన్నచిన్న పడవల సహాయంతో రవాణా జరుపుకోవాలను విస్తృతంచేయడానికి వీలుంటుంది. 1897లో రాబర్ట్ అనే ఇంజనీర్ తూర్పుతీరంలో కృష్ణపట్టణాన్ని సహజసిద్ధమైన పెద్ద రేవుగా అభివృద్ధి చేసే అవకాశం వున్నట్లు ప్రభుత్వానికి ఒక నివేదిక అందజేశాడు. 1936 సంలో కృష్ణపట్నం అభివృద్ధిగురించి స్థానిక రాజకీయ నాయకులు కొంతమంది దృష్టిచేశారు.1960 ప్రాంతంలో ఐ.యన్. యన్. సర్వీస్ అనే నౌక కృష్ణపట్నం రేవును సర్వే జరిపింది. ఆ తరువాత 1973లో షిప్పింగ్‌కార్పొరేషనుచెందిన డెవలప్‌మెంటు అడ్వైజర్ బ్రిగేడియర్ ఓ. పి. నరూల నాయకత్వంలో కేంద్ర బృందం కృష్ణపట్టణాన్ని తనిఖీ చేసి ఓడ రేవుగానే కాకుండా చేపల రేవుగా కూడా అభివృద్ధికి అవకాశాలువున్నాయని అభిప్రాయపడింది. కాని ఈ ప్రతిపాదన కూడా అచరణ రూపం దాల్చలేదు. తర్వాత ఈ రేవు అభివృద్ధికి బ్రిటిష్ బృందం మక్కువ చూపింది. కాని ఆ ప్రయత్నం కూడా నెరవేరలేదు. 1980 సంలో కృష్ణపట్నం రేవు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 17 కోట్ల 76 లక్షల రూపాయలతో రేవు సమగ్రాభివృద్ధికి అంచనాలు తయారు చేశాడు. ఇందులో చేపల హార్బర్ నిర్మాణానికి 265 లక్షలు. 150 మరపడవలు కొనుగోలుకు 303 లక్షలు రేవుకు మంచినీటి సరఫరా నిమిత్తం 60 లక్షలు వ్యాపారస్థులకు ఐస్‌ప్లాంట్ నిమిత్తం 147 లక్షలు, రేవుకు చుట్టు ప్రక్కలా గ్రామాలను కలిపేందుకు రోడ్ల నిర్మాణానికి 295 లక్షల రూపాయలు కేటాయించాడు. కాని రాష్ట్రప్రభుత్వం చేసిన ఈ అంచనాలను కేంద్రం కనికరించక పోవడంతో రాష్ట్రంలో అత్యంత సహజసిద్ధమయిన రేవుగా ప్రసిద్ధి చెందిన కృష్ణపట్నం రేవుపట్ల కేంద్రం నిర్లక్ష్యవైఖరిఅవలంభిస్తుందనే విమర్శ వినిపిస్తోంది.

కృష్ణపట్నం గత చరిత్రను పరిశీలిస్తే ఈ రేవు రాయలసీమకు వరప్రసాదినిగా భావించవచ్చు.కృష్ణపట్నం రేవు గుంటూరు కడప జిల్లాలోని బైరెడ్డి సున్నపురాయి, నెల్లూరు జిల్లాలోని మైకా, గ్రానైట్, సిల్కాన్, రాయలసీమలో వుండే ఇనిజ నిక్షేపాలను ఈ ఓడ రేవుద్వారా విదేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశముంది. ఈ విషయం మీద 70 సంవత్సరాల క్రితమే సర్వే జరిగినట్లు తెలుస్తోంది. తరువాత కృష్ణపట్నం నరకు రైలు హార్బర్నాన్ని నిర్మించేందుకు సర్వేచేశాడు. కృష్ణపట్నం సమీపంలో 1961-62లో లాంటా, లాంటైన, జగ్‌లదక్ అనే మూడు ఓడలు సుమారుమైలు దూరంలో లంగరు చేసి ఇనుపరాయిని లోడ్ చేసికొని పోవడం జరిగింది. దాని తర్వాత ఎర్రదుకనో నౌకలు తీరానికి రాలేదు. కృష్ణపట్నం గత చరిత్రను చూస్తే ఇక్కడినుంచి ఇండోనేషియా, బర్మా, చైనా, మలేషియా తదితర విదేశాలకు సైతం వ్యాపారం కొనసాగించినట్లు ఆధారాలు వున్నాయి. రాయలసీమ ప్రాంతం మొత్తానికి సముద్రమార్గంలో రాకపోకలుసాగించడానికి కృష్ణపట్నం ఓడరేవు చాలా అనువైనమార్గము. ఈరేవును చేపలరేవుగా ఉపయోగించుకొనేందుకు అన్నివసతులు వున్నాయి. గతంలో ఇక్కడ దొరికిన చేపలతో కాడ్ లివర్ ఆయిల్ కూడా తయారుచేయడం జరిగింది. ఈ రేవు గురించి ఆస్ట్రేలియా నిపుణులు సర్వే జరిపి దాంట్లో స్వర్గధామంగా అభివర్ణించబడ్డ కృష్ణపట్నం రేవు కనిపించే చేపల ఓడరేవుగా కూడా అభివృద్ధిచెందలేకపోయింది.1973లో కేంద్ర నౌకాయాన శాఖ ఆధ్వర్యంలో కృష్ణపట్నం వద్ద 425 లక్షం రుపాయలతో ఒక లైట్‌హౌస్ నిర్మాణం చేపట్టింది. 5 వేలు కిలోవాట్ల శక్తి కలిగిన విద్యుత్ దీపాన్ని ఈ లైట్ హౌస్‌కు అమర్చాడు. దీని కాంతివలన సముద్రములో 30 కిలోమీటర్ల దూరం వరకు కాంతి ప్రసరిస్తుంది. ఈ లైట్ హౌస్ ఓడలకు మార్గదర్శకం కావుతుంది.

ఈ ఓడరేవుకు 1985 సంవత్సరాంతంలో ఓడలు రాకపోకలు సాగించడం ఒక సంవత్సరం పూర్తికాక ముందే ఓడలు రాకపోకలు నిలిచిపోయాయి, ప్రభుత్వ నిబంధనలవలననే ఈ ఓడల రాకపోకలు నిలిచిపోయినట్లు వినిపిస్తున్నాయి. ఓడలు రాకపోకలు సాగిన ఆ సంవత్సరం ఇతర దేశాలకు చెందిన 6ఓడలు నుండి లక్ష ఇరవై వేల టన్నుల ఎరువులను అతి సునాయాసంగా ఈ ఓడరేవునుంచి దిగుమతి చేసికున్నాడు. పడుకునను ఇంత సునాయాసంగా ఈ ఓడ రేవు గుండా దిగుమతి, ఎగుమతులు జరిగేందుకు అవకాశాలున్నా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంవల్ల ఈ ఓడరేవు మూలబడివుంది. రాయలసీమ వరప్రసాదిగా వున్న ఈ ఓడరేవును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-టి. వి. రమణయ్య

యువచిత్ర అర్జున్ చిత్రంలో. నాగార్జున, విజయశాంతి

# మార్చి 1నుండి యువచిత్ర రెండో షెడ్యూలు!

అగ్రదర్శకుడు కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో యువచిత్ర అవినేత కె. మురారి నిర్మిస్తున్న దారి చిత్రం రెండో షెడ్యూలు ఫిబ్రవరి 1నుండి11వరకు తిరుపతి పరిసరాల్లో జరిగింది. ఈ షెడ్యూలులో అక్కినేని నాగార్జున, విజయశాంతిపై రెండుపాటలు, కొన్ని ముఖ్య పన్నివేశాలు నాగార్జున మోహన్ బాబులపై ఓ ఫైట్ చిత్రీకరించారు.

యువచిత్ర అర్జున్ పేనర్‌లో రూపొందే ఈచిత్రంలో నాగార్జున సరసన విజయశాంతి తొలిసారిగా నాయికగా నటిస్తోంది. ఇతరముఖ్య పాత్రలను మోహన్‌బాబు, జగ్గయ్య, చేబ్రోలు, చలపతిరావు, ప్రవీణ్‌శక్తి, సాక్షి,వంగాయల, బ్రహ్మానందం, జీవిత, శరత, చంద్రికా పోషిస్తున్నారు.

మార్చి 1నుండి 15 వరకు ఈ చిత్రం రెండవ షెడ్యూలు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో జరుగు తుందని నిర్మాత మురారిచెప్పారు. ఈచిత్రానికి కథ : శివశక్తి దత్త, విజయేంద్ర. మాటలు : సత్యానంద్, పాటలు : ఆత్రేయ, వేటూరి, కెమెరా : కె.యస్ ప్రకాష్, సంగీతం : "స్వరబ్రహ్మ" కె.వి. మహాదేవన్, ఫైట్స్ : సాహుల్ సమర్పణ : కె. నరసింహ నాయుడు నిర్మాత : కె.మురారి, దర్శకత్వం : కె. రాఘవేంద్రరావు.

-బి. ఎ. రాజు

## సినిమా వార్తలు

# "ఘర్షణ"గా అగ్నినక్షత్రం

"మానరగం", "నాయకుడు" చిత్రాలఫేం మణిరత్నం దర్శకత్వంలో ప్రస్తుతం తమిళంలో నిర్మాణమవుతున్న "అగ్నినక్షత్రం" చిత్రాన్ని తెలుగులో అనువదించే హక్కుల్ని "హెచ్చరిక" నిర్మాత సి.ఎల్. నరసారెడ్డి, "దమ్మెవరికి దేవుడు" నిర్మాత వి.సి. ప్రసాద్ పొందివున్నారన్న విషయం గతవారం తెలిపాము.

ఆ చిత్రానికి తెలుగులో "ఘర్షణ" అని పేరు పెట్టారు. మార్చి 6న రికార్డింగ్ మొదలెట్టి, డబ్బింగ్ పార్ట్ పూర్తిచేసి ఏప్రిల్‌లో విడుదలచేయ నిశ్చయించినట్లు నిర్మాత ద్వయం తెలిపారు.

కార్తీక్, అమల, ప్రభు, సిరోషా ప్రధాన జంటలుగా నటించిన ఈచిత్రానికి సంగీత దర్శకుడు: ఇళయరాజా, ఛాయాగ్రహకదర్శకుడు: శ్రీరాం, దర్శకత్వం: మణిరత్నం, నిర్మాణం: భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్.

కె. ఉమామహేశ్వరరావు

# మెదక్ జిల్లాలో పంచాయతి ఎన్నికల రంగం

జోగిపేట, ఫిబ్రవరి 26: 6వ తేదీనుండి 12వ తేదీవరకు నాలుగు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తున్నామని, అధికారికంగా ప్రకటన వెలువడడంతో ఆయా పార్టీలు మార్చి వారు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మెదక్‌జిల్లా అందోల్, పుల్కల్, అల్లాదుర్గం, పేర్కాన్‌పల్, రేగోడ్, శంకరంపేట మండలాల్లో తెలుగుదేశం, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీపరంగా జరగకపోయినా వారివారి అభ్యర్థులు గెలవడానికి పార్టీలు ప్రయత్నాలుచేస్తూ, అభ్యర్థుల అన్వేషణలో ఉన్నారు.

వివిధ పార్టీలవారు అభ్యర్థులకోసం గ్రామాలకు వస్తున్నట్లు తెలిసింది. పార్టీ అభ్యర్థులేగాక పనుకుబడిఉన్న స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అధికార పార్టీ అభ్యర్థులు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులను లోబరుచుకొని హైదరాబాద్‌కు పోయన్నారని రాజకీయ పరిశీలకులు తెలిపారు.

గతంలో జరిగిన జిల్లా, మండల ప్రజాపరిషత్, సహకార సంఘ ఎన్నికల్లో యువకులనే పార్టీ కేంద్ర కార్యాలయం ఎంపిక చేయడంతో, ఈసారిజరిగే పంచాయితీఎన్నికలలో నిలబడడానికి యువకులే రాజకీయాం వైపు ఆకర్షితులౌతున్నారు.

అందోలు మండలంలో మండలాధ్యక్షుడు శ్రీ వి. నారాయణ, పుల్కల్ మండలాధ్యక్షుడు శ్రీసుధాకర్‌రెడ్డి,శంకరంపేట మండలాధ్యక్షుడు శ్రీ వి. రాఘవగౌడ్‌లు తెలుగుదేశం పార్టీ వారుకావడం వల్ల ఆయాగ్రామాలలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించాలని తీవ్ర ప్రయత్నాలు చేయగలరని భావిస్తున్నాడు, ఇప్పటికే వారు మండలాలలోని గ్రామాలన్నీ తిరిగి వచ్చారు.

అల్లాదుర్గం మండలంలో మండలాధ్యక్షుడుశ్రీఅనిల్‌కుమార్‌రెడ్డి, రేగోడ్ మండలాధ్యక్షుడు శ్రీరాజేశ్వర్‌రెడ్డి,పెద్దాపూర్ మండలాధ్యక్షుడు శ్రీ బాలకృష్ణయ్యలు కాంగ్రెసుపార్టీ కావడంవల్ల అయా గ్రామాలలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించాలని తీవ్ర ప్రయత్నం చేయగలరని భావిస్తున్నాడు. ఇప్పటికే వారు మండలాలలోని గ్రామాలన్నీ తిరిగి వచ్చారు.

తెలుగుదేశంపార్టీకి చెందిన అందోలు నియోజక వర్గం శాసనసభ్యుడు శ్రీ యం. రాజయ్య మెదక్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ వి. మాణిక్‌రెడ్డి ఈ నియోజక వర్గంలోని మండలాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిపెట్టారు. ప్రజలలో మంచిపేరు ఉంది. కాంగ్రెసుపార్టీ అధినంలో ఉన్న మండలాలలోనిగ్రామపంచాయతీలలో "దేశం" సర్పంచ్‌లను గెలిపించుకొని ఈజిల్లాకు చెందిన రాష్ట్రపంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ కరణం రామచంద్రారావు, ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు మెప్పుపొందడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

జోగిపేట గ్రామ పంచాయతీ మెంబర్ జిల్లా టి.సి. సంఘం అధ్యక్షుడైన శ్రీ హెచ్. నారాయణగౌడ్‌కు కాంగ్రెస్ నుంచి సర్పంచ్ టికెట్ లభించినా, లభించక పోయిన పోటీచేయనున్నట్లు తెలిసింది.

జోగిపేట నుండి సర్పంచ్‌ను ప్రజలనిపోటీలోనిలబెట్టాలో కాంగ్రెస్‌పార్టీకిచెందిన ప్రస్తుతసర్పంచ్ శ్రీడి. గాలయ్య అభ్యర్థన సమావేశమై నిర్ణయించ నున్నట్లు తెలిసింది.

జోగిపేట సహకార సంఘానికి "దేశం" పార్టీ నుండి పోటీచేయడానికి ముందుకొచ్చిన శ్రీ రంగగోపాల్‌అప్పట్లో కోర్టు నుండి స్టే రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. శ్రీ రంగగోపాల్ "దేశం" పార్టీ నుండి సర్పంచ్‌పదవికై పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

# చేనేత రంగానికి చేయూత

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26: రాష్ట్రంలోని 60 లక్షల మంది చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాథమిక సౌకర్యాలు, షెడ్లు, ఆర్థిక సహాయం అందచేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నదని ఆప్కో చైర్మన్ శ్రీ ఆర్. రామచంద్రయ్య చెప్పారు. మహబూబ్‌నగర్‌జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు పదివేల గృహాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. అన్ని ముఖ్య పట్టణాలలోను నేత పనివారికి షెడ్లు నిర్మించి మగ్గాలు సరఫరా చేస్తామని చెప్పారు.

మహబూబ్ నగర్ జిల్లాలో గల 9 ఆప్కోవిక్రయ కేంద్రాల ద్వారా 1986-87 ఆర్థిక సంవత్సరంలో రు. 40 లక్షల 81 వేల విలువగల వస్త్రాలు విక్రయించామని తెలిపారు. షాద్‌నగర్, జడ్చర్ల, వనపర్తి, కల్వకుర్తి, అచ్చంపేట, గద్వాల, నాగర్ కర్నూలు, మహబూబ్ నగర్ పట్టణంలోని రెండు ఆప్కో విక్రయ కేంద్రాల ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంత వరకు రు. 32 లక్షల విలువైన వస్త్రాలు విక్రయించామని అన్నారు. నల్లగొండ, మహబూబ్ నగర్, హైద్రాబాదు జిల్లాలతో కూడిన నికిందరాబాదుడివిజనులోని 28 కేంద్రాల ద్వారా 86-87లో రు. కోటి 89 లక్షలు, 87-88లో రు. కోటి 68 లక్షలు విలువైన వస్త్రాలను విక్రయించామని తెలిపారు.

రాష్ట్రంలోని 17 డివిజనులలో 25 గోదాములు, 330 విక్రయ కేంద్రాల ద్వారా ఆప్కో వస్త్రాలు అమ్మకం సంతృప్తికరంగా సాగుతోందని, ఎగుమతుల కోసం ప్రత్యేకంగా ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, హైదరాబాదులో గోదాములు నెలకొల్పామని శ్రీ రామచంద్రయ్య తెలిపారు. ఢిల్లీ, బొంబాయి, కొచ్చిన్, మద్రాసు, బెంగుళూరు, కటక్, కలకత్తాలోని ఆప్కో షోరూంలతోపాటు దేశవ్యాప్తముగా ఇతర ముఖ్య పట్టణాలలో వంద షోరూములు ఉన్నాయని చెప్పారు. విలేకరుల సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ కె. వెంకటయ్య పాల్గొన్నారు.

## వాసవాంబ పర్మనెంట్ ఫండ్ సభ్యుల సమావేశం

అనంతపురం, ఫిబ్రవరి 26: అనంతపురం శ్రీ వాసవాంబ పర్మనెంట్ ఫండ్ సర్వసభ్యసమావేశం సంస్థ అధ్యక్షుడు శ్రీ పి.టి. విఠల్ అధ్యక్షతన జరిగింది. 47వ వీరిజయంతి సంబంధించిన బాలమ్సడీటు, లాభనష్టాలను అధ్యక్షుడు సభ్యులకుతెలుపగా సమావేశం ఆమోదించింది.

కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ గుప్త ఫండు పరిస్థితులను వివరించాడు. నిబ్బందికి ఒకనెలజీతం బోనసుగా ప్రకటించాడు. ఫండు సహాయదాడు శ్రీ ఎస్. రామారావు తదితరులు సమావేశములో పాల్గొన్నారు. (ని)

## సంఘాలు - ఎన్నికలు

ఇండియా లీఫ్ స్ప్రింగ్ వర్కర్స్ యూనియన్, నాచారం పారిశ్రామిక కేంద్రం. హైదరాబాద్‌జిల్లా (ఎ.ఐ.సి.టి.యు. అనుబంధం) కార్యవర్గం.

గౌరవ అధ్యక్షుడు : ఎం. విక్రమ్ కుమార్, అధ్యక్షుడు : వి. దేవయ్య, ఉపాధ్యక్షులు: కె.వీరేశం, జె. రవీందర్, ప్రధాన కార్యదర్శి : కె. లక్ష్మణ్‌రావు, సహాయ కార్యదర్శులు : పి.కె.సోమిరెడ్డి, కె. జనార్థనరావు, అర్గనైజింగ్ కార్యదర్శులు : సి. పట్లోళ్, కె. స్వామి, కోశాధికారి : జి. దేవదాస్.

## పంచాయతిల రిజర్వేషన్

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 26: వచ్చే నెలలో జరుగనున్న గ్రామ పంచాయతి ఎన్నికలను పురస్కరించుకొని కోవెలకుంట్ల మండలంలోని 17 పంచాయితీలలో అమడాల, పొట్టిపాడు పంచాయితీలను, దొర్నిపాడు మండలంలోని 11 పంచాయితీలలో చాకరాజువేముల, సుంకేసుపాపాల, తయ్యాలవాడ మండలంలో17 పంచాయితీలలోయడుమడుందిన్నె,రూపనగుడి సంతమడుం మండలంలోని 16పంచాయితీలలో అల్వకొండ, చనుతాపురం;కొలిమిగుండ్ల మండలంలోని 18 పంచాయతీలలో పుమ్మలపెంట, కల్వటూరు, జెలుం పంచాయితీలను రాష్ట్రప్రభుత్వంషెడ్యూల్డు కులాలవారికి కేటాయించింది.

# అధికారుల నిర్లక్ష్యం: సర్పంచ్‌ల ఆరోపణ

నర్సంపేట, ఫిబ్రవరి 26: వరంగల్లు జిల్లా నల్లబెల్లి మండలంలోని మూడు గ్రామాలలో షెడ్యూల్డు కులం సహకార సంస్థ ప్రవేశించిన 3 సామూహిక బావులలో, రెండు కూలిపోయాయని, అధికారులు ఈ బావులను బాగు చేయడం లేదని మండల సర్పంచ్‌ల సమావేశములో అయా గ్రామాల సర్పంచులు ఆరోపించారు. బావులు ప్రవేశిస్తే కూలీలకు డబ్బు సక్రమంగా చెల్లించలేదని అన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీ ఆమోదం లేకుండా, సర్పంచ్‌కు తెలుపకుండా ఇంజనీరింగ్ అధికారులు ఇష్టారాజ్యముగా పనులు నిర్వహించడం వలన ఎంతో నష్టం జరుగుతుందని, మేడపల్లి సర్పంచ్ ఆరోపించారు.

గ్రామ అభివృద్ధి కమిటీ అనుమతి లేనిదే బిల్లులు చెల్లించరాదని అదేశాలు జారీచేయాలని సర్పంచులు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుని కోరారు. అవసరతలకు జరిగితే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొంటామని మండల అధ్యక్షుడు శ్రీ వాసోరు సంగాలాల్ సభ్యులకు హామీ ఇచ్చారు.

మండలంలోని అనేక గ్రామాలలో మశూచి వ్యాధి సోకినా ఆరోగ్యశాఖ నిబ్బంది అయా గ్రామాలను సందర్శించడం లేదని సర్పంచులు ఆరోపించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ఎక్కడ ఉంటారో కూడా తెలియడంలేదని సందిగామ సర్పంచ్ అన్నారు.

నాన్‌మెడికల్ అసిస్టెంటులు సర్పంచేట, వరంగల్లులలో నివాసముంటూ గ్రామాలను అసలు సందర్శించడంలేదని ఆరోగ్యకేంద్రాల పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యిందని సర్పంచ్‌లు తెలిపారు.

మండలంలోని 14 గ్రామాలలో సేవలం రెండుగ్రామాలను మాత్రమే స్వంతగ్రామ పంచాయతీ భవనాలు ఉన్నాయని, అన్ని గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలను మంజూరు చేయాలని సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయితీలకు తగిన నిధులు కేటాయించాలని కోరారు.

పదవీవిరమణ చేస్తున్న సర్పంచ్‌లు తమకు అందించిన సహకారానికి మండల అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి వీడ్కోలు చెప్పారు.

## దివాన్ చెరువుకు ఎస్.టి.డి. టెలిఫోను బూత్ ఏర్పాటు చేయాలి

రాజానగరం, ఫిబ్రవరి 26: ఇక్కడకు సమీప గ్రామమైన దివాన్ చెరువులో ఎస్. టి. డి. టెలిఫోను బూత్‌ను ఏర్పాటు చేయవలసిందిగా మాజీ శాసన సభ్యులు శ్రీ వట్టిపల్లి సర్వరాజు టెలిఫోన్ అధికారులకు విజ్ఞప్తిచేశారు. శ్రీ కృష్ణపట్నం గ్రామంలో ఒక ఎస్టేంజి ఆఫీసు ఉన్నప్పటికి అది ప్రజల అవసరాలను తీర్చలేక పోతోందని, కనీసమ్ము త్వరగా కలవక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. దివాన్ చెరువు గ్రామం రాజమండ్రికి కేవలం 6 కిలోమీ॥ దూరంలో మాత్రమే ఉన్నదని, ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు పన్ను ఎగుమతి అవుతూ వుంటాయని, అంతేగాక ఇంకా ఈ గ్రామంలో స్టేట్ బ్యాంకు, హైస్కూలు, హార్టికల్చరల్ సహకార బ్యాంకులు ఉండి ప్రతిరోజు ఎంతో సమాచారం కోసం టెలిఫోను వినియోగం జరుగుతోందని, కావున ఈ అవసరాలను దృష్టిలో వుంచుకొని ఇక్కడ రాజమండ్రి ఎక్సేంజ్‌కి కలుపుతూ ఒక ఎస్.టి.డి.బూత్‌ను ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ పద్మరాజు టెలిఫోను అధికారులకు పంపిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

## గూడెం గోయంకా కళాశాల వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 26: స్వాతంత్ర్య అనంతరం దేశంలో అభివృద్ధి కంటే పాశ్చాత్యదేశాల సంస్కృతిని అనుకరించడం ఎక్కువైందని, స్త్రీలు మాత్రమే తమ కట్టుబాట్లుద్వారా భారతీయ నాగరికతను పరిరక్షిస్తున్నారని, ప్రముఖ కథారచయిత శ్రీ కప్పగంతుల మల్లికార్జునరావు అన్నారు. ఆయన స్థానిక డి.అర్, గోయంకా మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. మున్సిపల్ ఆడిటోరియంలో జరిగిన ఈ సభకు కళాశాల మేనేజరు శ్రీ సుబ్రమణ్యశర్మ అధ్యక్షత వహించారు.

ఈ సభలో శ్రీ కె. రామ్మోహన్ రావు, శ్రీ వై. నరసింహమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

అనంతరం కళాశాల విద్యార్థినులచే వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. కళాశాల ఫ్రాంచైజీ షిప్‌ను గెలుచుకున్న కుమారి సూర్య ప

# మల్లెల బాబ్జీ, దశరథరాం హత్యల వెనక ఎన్టీ ఆర్., చంద్రబాబులహస్తం

నంద్యాల, ఫిబ్రవరి 26 : మల్లెలబాబ్జీ, దశరథరాం, సెక్యూరిటి గార్డు హత్యలవెనక శ్రీ ఎన్.టి. రామారావుల్లుడు చంద్రబాబునాయుడుల హస్తముందని మాజీమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు.

నంద్యాలలో శనివారం సాయంత్రం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తు ఆయన రామారావు ప్రభుత్వం అవినీతికి ఆలవాలమైందని, మంత్రులందె లక్ష్యం లేదని విమర్శించారు.

ఇటీవల జిల్లాలో జరిగిన అల్ప సంఖ్యాకవర్గాల ఉర్దు అకాడమి, మరియు సంక్షేమశాఖ భవనం కార్యక్రమంలో జిల్లా మంత్రి శ్రీ ఫరూక్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, అలాగే నిజాం చక్కెర కర్మాగారం కార్యక్రమంలో కూడా చక్కెర శాఖమంత్రి అయిన శ్రీ ఫరూక్‌కు ప్రాధాన్యమీయలేదని ఆయన ఆరోపించారు. శ్రీ రామారావు ప్రారంభోత్సవాలకు ముందుంటడని, అందువల్లనే శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి యిటీవల కృష్ణాజలాల మళ్ళింపును ప్రారంభించినపుడు ఆ ఫలాలు పాలు కావలని వచ్చిందని వివరించారు.

అయితే ఈ టీవల సంకేతులవద్ద బ్యారేజ్‌ను ప్రారంభించినపుడు శ్రీ రామారావును శ్రీ సుబ్బారెడ్డి అవర కాటన్‌దొర అని ప్రస్తుతించడం తన కెంతో బాధ కలిగించిందని ఆయన అన్నారు. ఈ కపటసన్యాసి ఆ మహనీయుడితో పోలికాలదని ఆయన అన్నాడు.

ఇంత అవినీతిపరుడైన శ్రీ రామారావుకు యిప్పటికి కొన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకడంపట్ల ఆయన విస్మయం వెలిబుచ్చారు. ఈవిధంగా రాష్ట్రంలో పలుప్రాంతాలలో చెప్పినదే తిరిగి చెబుతున్న శ్రీ శ్రీనివాసులు రెడ్డి ఉపన్యాసం పూర్తికాకముందే జనం వెళ్ళిపోవడానికి సిద్ధమవటంలో పరిస్థితిని గమనించిన శ్రీ రెడ్డి తన ఉపన్యాసాన్ని ముగించాడు.

తరువాత మాట్లాడిన వారు కూడా కొత్త విషయాలేవీ చెప్పకపోవడంతో ప్రజలు అనాసక్తత వెలిబుచ్చారు. ఈ సభకు సుమారు 6వేల మంది హాజరయ్యారు. సినినటుడు నాగభూషణర్థి దీనిలో పాల్గొనలేదు.

అయితే రాష్ట్ర శిలయ్యనేత ప్రధాన కార్యదర్శి శ్రీ పి. చెంగారెడ్డి, డా. శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎం.ఎల్.సి. శ్రీ మాదాసు గంగాధరం, మాజీమంత్రి శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

అల్లర్లు జరగవచ్చుననే భయంతో పెద్దఎత్తున బందోబస్తు చేశారు. అయితే అవాంఛనీయ సంఘటనలేవీ జరగలేదు.

## శ్రీలంక ఎన్నికలు ఆపండి : వి.పి.

ఎరోడ్, ఫిబ్రవరి 26 : శ్రీలంక ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో జరప తలపెట్టిన ఎన్నికలను వెంటనే నిలుపు చేయాలని జనమోర్చా నాయకుడు శ్రీ వి.పి. సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రియిక్కడజరిగినఒకఒకబహిరంగసభలో ప్రసంగిస్తు ఆయన శ్రీలంకలోని తమిళులలో 40శాతం మంది ప్రాణ భయంతో వేరే దేశాలకు తరలిపోయిన యీ సమయంలో ఎన్నికలు నిర్వహించటం కేవలం ప్రహసనం మాత్రమే భారతరత్న-శ్రీలంక ఒప్పందంలో భాగస్వామి అయిన మన దేశాన్ని సంప్రదించకుండా శ్రీలంక ప్రభుత్వం యీ ఎన్నికలను ఏకపక్షంగా ప్రకటించిందని ఆయన విమర్శించారు.

